ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

మంగళవారం 24-03-2026 పేజీలు : 16

రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలపై

## అసెంబ్లీలో హాట్ టాపిక్



ప్రభుత్వ నిర్లక్ష్యం వీడి వెంటనే చెల్లింపులు చేయాలి: ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ డిమాండ్

6 పేజీలో...

అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన

## పరిష్కారం చూపండి

### జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా



12 పేజీలో...

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా, మార్చి 23,(విజన్ ఆంధ్రా); ఇందిరమ్మ ఇండ్లను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనుమతులు లభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంట వెంటనే పూర్తి చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. చివరిదశ పనులు మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేసి, గృహ ప్రవేశాలు చేపట్టాలని అన్నారు. వారం వారిగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు గృహ ప్రవేశాలు పూర్తి చేసిన ఇండ్ల వివరాలు, ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ



ఇండ్ల వివరాలు అధికారుల ద్వారా సమీక్షించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, హౌసింగ్ పిడి రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 10 ఏళ్ల డ్రైనేజీ సమస్యకు చెక్

### - తెర్లుమద్ది సర్పంచ్ బైతి దుర్గమ్మ తక్షణ స్పందన



2 పేజీలో...

## ప్రజా సమస్యల పరిష్కారానికై.. కదిలిన ఎర్ర సైన్యం

- ఇండ్లు, ఇండ్ల స్థలాలు, భూ సమస్యల పరిష్కారమే ముఖ్యం
- రామోజీ ఫిలింసిటీలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి
- కప్పపహాడ్ లో 98 ఎకరాల భూమిని పేదలకు పంచాలి
- ఫార్మాసిటీ రైతులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ
- ఇబ్రహీంపట్నం నుండి కలెక్టరేట్ వరకు సాగిన పాదయాత్ర
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేత
- పాదయాత్రకు జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన అశేష జనవాహిని



14 పేజీలో...

## వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### -- మక్కల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి -- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 23, (విజన్ ఆంధ్ర) : రైతును రాజును చేయాలనే లక్ష్యంతో సిఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఓడిసిఎంఎస్ మరియు మార్కెట్ కమిటీ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మక్కలకు నిర్ణయించిన మద్దతు ధర రూ 2400 ఉండగా మధ్య దళారులు మక్కలను రూ 1600 నుండి రూ 1700 కే కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోకి రైతులు పంటను తీసుకువచ్చే ముందు వ్యవసాయ శాఖ అధికారులతో నమోదు చేయించుకోవాలని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ 21వేల కోట్లతో రుణ మాఫీ, 18వేల కోట్లతో రైతు భరోసా, 3వేల 500 కోట్లతో సన్నాలకు బోనస్,



వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కు 14కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రైతులు వరి మాత్రమే కాకుండా ఇతర పంటలు, పాడి పరిశ్రమ, కోళ్లు, గొర్ల పెంపకంపై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్క్ ఫెడ్, మార్కెట్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 10 ఏళ్ల డ్రైనేజీ సమస్యకు చెక్

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో గత దశాబ్దకాలంగా కొనసాగుతున్న ప్రమాదకరమైన డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గ్రామంలోని బాధవేణి నారాయణ ఇంటి వద్ద ఉన్న ఈ సమస్య కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ప్రత్యేకంగా ఆ మార్గంలో వెళ్లే ట్రాక్టర్లు, ఇతర వాహనాలు పలుమార్లు బోల్తా పడిన సంఘటనలు చోటుచేసుకోవడంతో ప్రజల్లో భయం నెలకొంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత విషమించి, రాకపోకలు సైతం కష్టంగా మారినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సమస్యను గ్రామ ప్రజలు ఇటీవల ఎన్నికైన సర్పంచ్ బైతి దుర్గమ్మ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి పాలకవర్గంతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అవసరమైన చర్యలు చేపట్టి డ్రైనేజీ వ్యవస్థను సరిచేయడంతో పాటు ప్రమాదాన్ని నివారించే విధంగా పనులు పూర్తి చేయించారు. దీంతో కాలనీ నివాసులు ఊపిరి పీల్చుకుంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యను తక్షణమే పరిష్కరించిన సర్పంచ్ బైతి దుర్గమ్మ కి మరియు పాలకవర్గ సభ్యులకు గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి పట్ల ఇలాంటి స్పందన కొనసాగించాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

అందోల్ మార్చి 23 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అవినీతిపాలన, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తూ బీజేపీ రాష్ట్ర నాయకత్వం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో సోమవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీజేపీ నాయకులను మెదక్ జిల్లా అల్లాదుర్గంలోని బస్టాండ్ లో మండల బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ, ప్రజల బతుకులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ అవినీతి, అరాచక, కమీషన్ల పాలనను నిలదీస్తూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల బతుకులు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాల రాములు వడ్ల బాల్ రాజ్ తదితరులు ఉన్నారు.

## మందు బాబులకు నిలయం గా మారిన మండల తాహసీల్దార్ కార్యాలయం



శంకర్ పల్లి, మార్చి23 (విజన్ ఆంధ్ర ) : శంకర్ పల్లి మండల కార్యాలయం వద్ద ఉన్న కార్ పార్కింగ్ స్థలంలో విచ్చలవిడిగా ఖాళీ మందు సీసాలు దర్శనం ఇస్తున్నాయి. మండల కార్యాలయంనకు చాలామంది ప్రజలు తమ పనుల కోసం వస్తూ ఉంటారు కారు పార్కింగ్ చేసే సమయంలో ఖాళీ సీసాలు పగిలిపోయి, అక్కడికి వచ్చే ప్రజలకు గుచ్చుకునే అవకాశం ఉంది, మండల కార్యాలయం ఎదుట ఉన్న వైన్స్, హోటల్ లలో బెల్ట్ షాపులు నిర్వహణ ఉండడం వలన మండల కార్యాలయం మందు బాబులకు అడ్డగా మారింది ఇది వారంతంలో మరి చాలా ఎక్కువగా కనిపిస్తూ దృశ్యం ఇలాంటి కార్యకలాపాలను మండల అధికారులు గుర్తించి ఇకపై ఇలాంటి కార్యకలాపాలు జరగకుండా తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

# మరణ ధ్రువీకరణ పత్రం పొందడంపై కొలం గిరిజనులకు అవగాహన

### - డిఎల్పిఓ ప్రభాకర్, ఎంపీవో గంగాధర్ రెడ్డి



గాదిగూడ,మార్చి 23(విజన్ ఆంధ్ర):పుట్టినప్పుడు బర్త్ సర్టిఫికెట్ తీసుకోవడం ఎంత అవసరమో ఎవరైనా చనిపోతే వారి మరణ ధృవీకరణ పత్రం తీసుకోవడం కూడా అంతే అవసరం ఉందని డిఎల్పిఓ ప్రభాకర్ అన్నారు.సోమవారం గాదిగూడ మండల కేంద్రంలోని సాంగ్వి గ్రామ పంచాయతీ పరిధిలో భీంజీగూడ గ్రామ కొలం గిరిజనులకు మరణ ధ్రువీకరణ పత్రం పొందడంపై డిఎల్పిఓ ప్రభాకర్,ఎంపివో గంగాధర్ రెడ్డి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణ ధ్రువీకరణ పత్రం (ఐమఛ్ష జవతీఅటఱఛీఙవ) అనేది ఒక వ్యక్తి మరణాన్ని చట్టబద్ధంగా నిరూపించే ప్రభుత్వ పత్రం.ఇది ఆస్తి హక్కుల బదిలీ,బీమా క్లెయిమ్‌లు, బ్యాంక్ ఖాతాల మూసివేత, పెన్షన్ వంటి చట్టపరమైన పనులకు అత్యంత అవసరం ఉంటుంది అన్నారు.మరణం సంభవించిన 21 రోజులలోపు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నమోదు చేయాలన్నారు.కొంత మందికి అవగాహన లేక చెనిపోయి 4-5 సంవత్సరాలు పూర్తి అయిన ఇప్పటికే మరణ ధ్రువీకరణ పత్రం పొందుతలేరు.గ్రామంలో ఉన్న ప్రతిఒక్కరికి మరణ ధ్రువీకరణ పత్రం పొందడంపై అవగాహన కల్పించాలని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శికి సూచించారు.కార్యక్రమంలో సర్పంచ్ జంగ్నాక్ సరస్వతి బాపూరావ్,పంచాయతీ కార్యదర్శి లు సునీల్,రమేష్,గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులతో బిజెపి ఉద్యమాలను ఆపలేరు

### బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ




అలంపూర్ మార్చి 23 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పిఎస్ లో ఐజ బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, పట్టణ అధ్యక్షులు నరసింహ, బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. సోమవారం బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు చలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా వారి పిలుపునివ్వడం జరిగినది. అందులో భాగంగా ఐజ మండల పట్టణ బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకోవడం జరిగినది. ఈ ముందస్తు అరెస్టులతో బిజెపి ఉద్యమాలను ఆపలేరని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లలో ఇచ్చిన హామీలను కచ్చితంగా వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో బిజెపి ఆధ్వర్యంలో ధర్నాలు, ఉద్యమాలు పెద్ద ఎత్తున చేపడతామని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఐజా పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, తుంకుంట అంజి, రాజశేఖర్, బిజెపి సీనియర్ నాయకులు వీరయ్య ఆచారి, శ్రీకాంత్, రంజిత్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి ముఖచిత్రం మారుస్తాం

### సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో సర్పంచ్ రామేశ్వర్



మర్పల్లి మార్చ్ 23 (విజన్ ఆంధ్ర): మర్పల్లి గ్రామ ముఖచిత్రాన్ని మార్చివేసి అభివృద్ధి కి కేరాఫ్ అడ్రస్ గా తీర్చి దిద్దుతామని గ్రామ సర్పంచ్ రామేశ్వర్ అన్నారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని 10వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సోమవారం నాడు వార్డులో నూతనంగా నిర్మించనున్న సి.సి. రోడ్డు పనులను కొబ్బరికాయలు కొట్టి సర్పంచ్ రామేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా సర్పంచ్ రామేశ్వర్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి గల్లీని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రాధాన్యత క్రమంలో సి.సి. రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు, మాజీ ఎంపీటీసీ శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ పాండు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహులు యాదవ్, పంతులు బావి శ్రీనివాస్, జాఫర్, కి ఫైట్ ,వార్డ్ మెంబర్లు పోలాస్ భరత్, దామోదర్, బక్క మహిపాల్, తిరుపతి, పసల మారితి, కోహిర్ లింగం, అఫ్రస్ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో బీజేపీ నేతల అక్రమ అరెస్ట్



మల్యాల, మార్చి 23 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీజేపీ చేపట్టిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని బీజేపీ మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం ధ్వజమెత్తారు. సోమవారం ముట్టడికి వెళ్లకుండా పోలీసులు మండలంలోని బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

?ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల బతుకులను ఆగం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎంతమందిని అరెస్ట్ చేసినా అసెంబ్లీ ముట్టడి విజయవంతం అవుతుందని, ఆరు గ్యారెంటీల అమలుపై నిలదీసి తీరుతామని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి, నాయకులు పొన్నం సాయి, బొమ్మన పరమేష్ తదితరులు పాల్గొని అరెస్ట్ అయ్యారు.

# సంత వేలం పాట

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 23 టేకులపల్లి మండలంలోని టేకులపల్లి మరియు గోలియా తండా పంచాయతీల ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న వారాంత సంతకు సంబంధించిన వేలం పాటను సోమవారం పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ వేలం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ప్రారంభంలో రూ.8 లక్షలతో వేలం ప్రారంభమై, ఆసక్తిగల వ్యక్తుల మధ్య పోటీ నెలకొంది. చివరకు మూడ్ వాసుల రూ.13,50,000లకు సంత హక్కులను దక్కించుకున్నారు.గోలియా తండా వాసి నిర్వహణ, వసతుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, సమస్య పరిష్కరించే వరకు సంత వేలం పాట నిర్వహించకూడదని పేర్కొన్నాడు.సంతలో ఎలాంటి వసతులు లేకపోవడంతో ఎండకు ఎండి, వానకు తడిచి పోతున్నామని విక్రయదారులు వాపోయారు.సంత ద్వారా వచ్చే ఆదాయం గ్రామ అభివృద్ధికి వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గణేష్ గాంధీ, గోలియా తండా పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, టేకులపల్లి సర్పంచ్ బోడబాలు, గోలియా తండా సర్పంచ్ నాకా, టేకులపల్లి పంచాయతీ కార్యదర్శి శోభన్, ఉప సర్పంచ్, వార్డు నెంబర్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే ధ్యేయం

## గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ మార్చి 23(విజన్ ఆంధ్ర): గ్రామ శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రెండవ వార్డు లో సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచి బస్సమోని శ్రీనివాస్, పాలాది మల్లీశ్వరి రంగనాథం ,గ్రామ కార్యదర్శి గిరి గౌడ్,ముదికొండ రమేష్,మారేపల్లి శ్రీను,శిరుశనగండ్ల శేఖర్, రవీందర్ రెడ్డి,బయ్య మల్లయ్య,ఆనంద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీలో ఉన్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల అరెస్టులు అన్యాయం



కార్మిక సంఘాల ఐక్యవేదిక

బెల్లంపల్లి, మార్చి 23 విజన్ ఆంధ్ర : డ్యూటీలో ఉన్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని కార్మిక సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) తీవ్రంగా ఖండించింది. లేబర్ కోడ్ల రద్దు కోసం హైదరాబాదులో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి వెళుతున్న కార్మికులను అడ్డుకునేందుకు ఈ అరెస్టులు జరిగాయని ఆరోపించింది. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఉద్యమిస్తున్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో నిరసనలకు వెళుతున్న కార్మికులను ముందుగానే అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని తెలిపింది. అరెస్టు చేసిన కార్మికులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, కార్మికులపై దౌర్జన్యాలను నిలిపివేయాలని జేఏసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీలో ప్రతిపక్ష సర్పంచులకు చిన్న చూపు

- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్లు గెలుపొందిన గ్రామాల్లో ప్రోటోకాల్ పాటించని అధికారులు?
- బిఆర్ఎస్ సర్పంచ్లను అవమాన పరుస్తున్నారని కొల్లాపూర్ మండల పరిషత్ ,తాసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నా



కొల్లాపూర్ మార్చి 23: (విజన్ ఆంధ్ర) : స్థానిక ఎన్నికల్లో ప్రజల ఓట్లతో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామాల సర్పంచ్లను ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో వాళ్లకు ఫోటో కాల్ లేకుండా చేస్తున్నారని కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో సోమవారం మండల పరిషత్ , తాసిల్దార్ కార్యాలయం ముందు ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన కొన్ని గ్రామాల సర్పంచులు కౌన్సిలర్లు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మొలచింతలపల్లి సర్పంచ్ వరలక్ష్మి మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై కొల్లాపూర్ మండల పరిషత్ , తాసిల్దార్ కార్యాలయాలకు బిఆర్ఎస్ సర్పంచులు వచ్చినప్పుడు వాళ్లకు కనీసం అధికారులు విలువ ఇవ్వడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ విషయంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్లను అవమానపరిచిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రామాల్లోకి వచ్చినప్పుడు సర్పంచ్ పర్మిషన్ తీసుకుని గ్రామాల్లోకి రావాలన్నారు. అదేవిధంగా సిసి రోడ్లు గాని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు సర్పంచ్లకు ఇవ్వకుండా తన అనుచరులకు ఓడిపోయిన సర్పంచ్లకు అప్పగిస్తున్నారని టీఆర్ఎస్ పార్టీ సర్పంచులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారుల తీరు అలాగే మంత్రి జూపల్లి కృష్ణా తీరు మార్చుకోకపోతే టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిపక్ష సర్పంచులమైన మేము పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏల్లూరు సర్పంచ్ శశికళ. మాచినేనిపల్లి సర్పంచు చంద్రయ్య. సింగోటం సర్పంచ్ యాదన్నగౌడ్. ఉప సర్పంచ్ లు. సింగోటం ఉప సర్పంచ్ సాయి కృష్ణ గౌడ్. రామాపురం ఉప సర్పంచ్ పరశురాముడు. తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నేత్రాలకు నేతల గంతలు... !

- నేతల ఫ్లెక్సీల చాటున సిసి కెమెరాలు!
- ప్రజాప్రతినిధుల అత్యుత్సాహం..భద్రతకు తూట్లు



మందమర్రి,మార్చి 23(విజన్ ఆంధ్ర)శాంతిభద్రతల పరిరక్షణ కోసం,నేరాలను అరికట్టడానికి పోలీసులు ఏర్పాటు చేసిన నిఘానేత్రాలు కళ్లున్నా చూడలేని స్థితిలో ఉన్నాయి.మండల కేంద్రం రామకృష్ణాపూర్ పట్టణ జయశంకర్ చౌరస్తాలో రాజకీయ నాయకులు తమ ప్రచార ఆర్భాటం కోసం ఫ్లెక్సీలు, బ్యానర్లు కెమెరాలకు అడ్డంగా మారాయి.వేల రూపాయల ప్రజా ధనంతో ఏర్పాటు చేసిన నిఘా వ్యవస్థ నిరుపయోగంగా మారుతోంది.కెమెరాలు చూడకపోవడం వల్ల ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే నిందితులను గుర్తించడం పోలీసులకు కష్టతరంగా మారనుంది.నిబంధనల ప్రకారం సిసి కెమెరాలకు ఆటంకం కలిగించడం నేరమైనప్పటికీ, రాజకీయ పలుకుబడితో నాయకులు వీటిని బేఖాతరు చేస్తున్నారు.నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం కెమెరాలు పెడితే,నాయకులు తమ ఫోటోల కోసం వాటిని మూసివేయడం ఎంతవరకు సమంజసం పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పోలీసులు స్పందించి కెమెరాలకు అడ్డంగా ఉన్న ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అభివృద్ధి దిశగా బుచన్నపల్లి

## రూ.10 లక్షల సీసీ రోడ్డు పూర్తి

## సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, ఉప సర్పంచ్‌లకు కాలనీ వాసుల ఘన సన్మానం



మర్పల్లి, మార్చి 23 (విజన్ ఆంధ్ర ): మర్పల్లి మండలంలోని బుచన్నపల్లి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. గ్రామంలోని 9వ మరియు 10వ వార్డుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ వెంకట్ రాంరెడ్డి, ముఖ్యంగా రహదారి నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించింది.గ్రామంలోని మల్లన్న స్వామి ఆలయం నుండి జన్నుల చిన్న మహేందర్ నివాసం వరకు సుమారు రూ. 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టగా, పనులు నాణ్యతతో పూర్తయ్యాయి. ఈ రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలకు రవాణా సౌలభ్యం పెరగడమే కాకుండా, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయి. దీని వల్ల కాలనీ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సోమవారం కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి గ్రామ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి మరియు ఉప సర్పంచ్ షకులోద్దీన్‌లకు శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధి పట్ల వారు చూపుతున్న చిత్తశుద్ధి, నాణ్యతతో కూడిన పనులు చేపట్టడం పట్ల ప్రశంసలు కురిపించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వల్ల గ్రామం ఆదర్శ గ్రామంగా మారుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి విజేందర్రెడ్డి బుచ్చిరెడ్డి, అక్కెల్లి కిష్టప్ప,మల్లన్న, నర్సింలు, పి రాములు ,బి వేంకట్ రెడ్డి,కె యాదవ్ రెడ్డి,జైపాల్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,భక్తరెడ్డి,నరేష్ ,బల్లప్ప, శేఖర్,నర్సింహులు, పి.పండు తదితరులు పాల్గొన్నారు.

# వీరులకు ఘన నివాళులు



మందమర్రి,మార్చి23 (విజన్ ఆంధ్ర) : మందమర్రి పట్టణ భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి పురస్కరించుకొని వీరులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రెవల్యూషన్ సంఘం సభ్యులు వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం స్వచ్ఛంద సంస్థ సభ్యులు అనిల్ భగత్, అక్బర్ ఖాన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అంటే పోరాట స్ఫూర్తని,దేశం కోసం బలిదానం చేసిన వీరుల త్యాగం మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు,స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



నిజామాబాద్ మార్చ్23:( విజన్ ఆంధ్ర) : జక్రాన్ పల్లి మండలం తొర్లికొండలో గల శిలాతీర్థ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డికి ఆలయ కమిటీ వారు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యేను కలిసి ఈ నెల 27న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చేపట్టే రథయాత్రలో పాల్గొనాలని ఆహ్వానం పలికారు. ఆలయ కమిటీ చైర్మన్ కిరణ్ అనుపమ్, గ్రామస్థులు శ్రీనివాస్ గౌడ్, నల్ల గంగారెడ్డి, నర్సారెడ్డి,రూపేష్ తదితరులున్నారు.

# భాజపా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

### ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి

నిజామాబాద్ మార్చ్ 23:( విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీసులు పార్టీ నాయకులను, కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేసినప్పటికీ, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్, పాలెపు రాజు, దాంపల్లి జ్యోతి, పోల్కం వేణు, సంఘం అనిల్, ఓం సింగ్ నాయక్, నాయిడి రాజన్న, చింత ప్రసన్నారెడ్డి బొబ్బిలి వేణు, బంటు ప్రీతి, కల్పే అర్చన, శశాంక్ రెడ్డి, ఇప్పకాయల కిషోర్, చింతకాయల రాజేందర్, నిమ్మల శ్రావణ్,ఎర్రం సుధీర్, యాదాల నరేష్, మల్క మహేందర్ ఆనంద్ రావు, శంకర్ రెడ్డి, జగన్ రెడ్డి, గడ్డం రాజు, జంగిటి ఆనంద్, దండు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పోతుగల్ సర్పంచ్ వ్యవహారంపై ఫిర్యాదు

### - కలెక్టర్‌కు ఉపసర్పంచ్, వార్డు సభ్యుల విన

### - పోతుగల్ సర్పంచ్ వ్యవహారంపై ఫిర్యాదు

### - కలెక్టర్‌కు ఉపసర్పంచ్, వార్డు సభ్యుల వినతి



విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో సర్పంచ్ వ్యవహారశైలిపై వివాదం చెలరేగింది. గ్రామ ఉపసర్పంచ్ కోల కృష్ణతో పాటు 11 మంది వార్డు సభ్యులు కలిసి ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు.

వార్డు సభ్యుల వివరాల ప్రకారం, సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, సమావేశాల విషయంలో ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. అలాగే, సర్పంచ్ భర్త పెద్దిగారి శ్రీనివాస్ అధికారిక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.ఈ నెల 11-03-2026న పోతుగల్ రైతువేదికలో గ్రామసభ నిర్వహించిన అనంతరం, గ్రామ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు మరియు అభివృద్ధి పనులపై చర్చించేందుకు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయంలోని మీటింగ్ రూమ్‌కు వెళ్లగా, ఆ గది తాళం వేసి ఉండటాన్ని గుర్తించారు. పంచాయతీ కార్యదర్శి, క్లర్క్‌ను తాళం తీసివేయమని కోరగా, సర్పంచ్ అనుమతి లేదని వారు తెలిపారని చెప్పారు.దీంతో సర్పంచ్‌కు ఫోన్ ద్వారా సంప్రదించగా, "నేను లేకుండా మీటింగ్ రూమ్ ఇవ్వను" అని చెప్పినట్లు సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనతో ఉపసర్పంచ్, వార్డు సభ్యులను అవమానించారని వారు పేర్కొన్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో ఉపసర్పంచ్ కోల కృష్ణతో పాటు 11 మంది వార్డు సభ్యులు కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో విచారణ చేపట్టి తప్పులు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# అసెంబ్లీ ముట్టడితో కాషాయసేన గర్జన

### - కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై బీజేపీ ఆగ్రహం

### - శాంతియుత నిరసనలో ఉద్రిక్తతలు, అరెస్టులపై విమర్శలు



కుత్బుల్లాపూర్, మార్చి 23 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర రాజకీయాల్లో ఉద్రిక్తతలకు దారితీసిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు ఘాటుగా నిరసన వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అసెంబ్లీ గేటు వద్ద కాషాయసేన నినాదాలతో మారుమోగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన గాజులరామారం మాజీ కార్పొరేటర్, తెలంగాణ మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరిస్తోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని వారు ఆరోపించారు. ప్రత్యేకంగా రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా, వైద్య రంగాలకు తగిన నిధులు కేటాయించలేదని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి చూపుతోందని విమర్శించారు. "ఆరు గ్యారంటీలు ఎక్కడ?" అంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని నిలదీశారు. నిరసన కార్యక్రమం సందర్భంగా కొందరు కార్యకర్తలు బారికేడ్లు దాటేందుకు యత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమపై పోలీసులు అప్రజాస్వామికంగా అరెస్టులు చేపట్టారని బీజేపీ నేతలు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనకు వ్యతిరేకంగా తమ పోరాటం రాజీలేనిదని బీజేపీ శ్రేణులు స్పష్టం చేశాయి. ప్రజలను మోసపూరిత హామీలతో వంచించిన ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో దాసి నాగరాజు, సుబ్బారావు, రచ్చ చక్రధర్, బిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ అసోసియేషన్ కు రెండు అత్యుత్తమ సేవా అవార్డులు

### -అమ్మ ఫౌండేషన్ సభ్యులకు అభినందనల వెల్లువ

వెంకటాపురం (నూగూరు) మార్చి 23 (విజన్ ఆంధ్ర) : సమాజ సేవ పట్ల నిబద్ధత, నాణ్యత, అంకితభావంతో ముందుకు సాగుతున్న మా ఆదివాసీ మిత్రుల మానవత అసోసియేషన్ "అమ్మ ఫౌండేషన్"కు రెండు ప్రతిష్టాత్మక గుర్తింపులు లభించాయి. ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్తో పాటు నీతి అయోగ్ ఎన్ జివో దర్పణ్ ఎన్రోల్మెంట్ పొందడం సంస్థకు గర్వకారణంగా నిలిచింది. ఇవి కేవలం అవార్డులు మాత్రమే కాకుండా, అమ్మ ఫౌండేషన్ సేవలపై సమాజం మరియు ప్రభుత్వానికి ఉన్న విశ్వాసానికి ప్రతీకలని పలువురు అభినందించారు. ఈ గుర్తింపులతో సంస్థ బాధ్యత మరింత పెరిగిందని, సమాజ సేవ, అభివృద్ధి, విద్య తదితర రంగాల్లో మరింత శక్తివంతంగా ముందుకు సాగుతామని అమ్మ ఎన్జీవో ఫౌండర్, చైర్మన్ డాక్టర్ పీర్ల కృష్ణ బాబు సోమవారం తెలిపారు . సమాజ సేవ ప్రయాణంలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "సర్వీస్ విత్ కమిట్మెంట్ క్వాలిటీ విత్ పర్పస్" అన్నదే అమ్మ అసోసియేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు సర్టిఫికెట్లను ఆయన స్వీకరించడం జరిగింది.

# గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్-ట్రాయ్

### జాతీయ సదస్సు విజయవంతం =ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్ - ఎఐ యుగంలో విద్యా మార్పులు పై చర్చలు.

గోదావరిఖని మార్చ్-23(విజన్ ఆంధ్ర) ని గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్ ట్రాన్స్‌ఫార్మింగ్ రీసెర్చ్ అండ్ అకాడెమిక్స్ ఇన్ ది ఎఐ యుగం" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు సోమవారం విజయవంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా విద్యావేత్తలు, పరిశోధకులు పాల్గొన్న ఈ సదస్సు విద్యా రంగంలో నూతన దిశలను ప్రతిపాదించింది.

ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎస్. సుధర్శన్ రావు (రిటైర్డ్ ప్రిన్సిపల్, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్) తన కీలక ప్రసంగంలో ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్ మరియు కృత్రిమ మేధస్సు విద్యా రంగంలో తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులను వివరించారు. భవిష్యత్ విద్యా విధానాల్లో వీటి ప్రాధాన్యత పెరుగుతుందని పేర్కొన్నారు.

గౌరవ అతిథిగా పాల్గొన్న డా. ఈ. మనోహర్ విద్యా రంగంలో నూతన ఆవిష్కరణల అవసరాన్ని ప్రస్తావిస్తూ, సాంకేతికత ఆధారిత విద్య ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. సదస్సు నిర్వహణ కార్యదర్శి డా. పి. శంకరయ్య మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా సుమారు 100 మంది ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు.



# భక్తి మార్గంలో యువకులు... చేవెళ్లలో హనుమాన్ దీక్షలు

చేవెళ్ల,మార్చి 23 (విజన్ ఆంధ్ర): చేవెళ్లలో యువత ఆధ్యాత్మికత వైపు అడుగులు వేస్తూ హనుమాన్ దీక్షలను స్వీకరించడం విశేషంగా మారింది. హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో జరిగిన కార్యక్రమంలో పలువురు యువకులు దీక్షలు తీసుకున్నారు. అర్చకులు వాసుదేవ్ ఆధ్వర్యంలో మాలధారణ నిర్వహించారు. యువత పాల్గొని భక్తి, శక్తి, నియమ నిష్ఠలతో జీవనం గడపాలని సంకల్పించారు. దీక్ష ద్వారా శారీరక, మానసిక శుద్ధి కలుగుతుందని, సమాజానికి సేవ చేయాలనే బాధ్యత పెరుగుతుందని వారు పేర్కొన్నారు. లోకక్షేమం, దేశాభివృద్ధి కోసం తమ వంతు పాత్ర పోషించాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 2న జరగనున్న హనుమాన్ జయంతి సందర్భంగా చేవెళ్లలో నిర్వహించనున్న "వీర హనుమాన్ విజయ యాత్ర"ను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ యాత్రలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దీక్ష స్వీకరించిన వారిలో చంద్రశేఖర్, శ్రీపాల్, మహేందర్, సురేందర్, శేఖర్ తదితరులు ఉన్నారు.

# భగత్ సింగ్ ఆశయబాటలో పయనిద్దాం: ఎంసిపిఐ యు నేతల పిలుపు

బెల్లంపల్లి మార్చి 23 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని రామ టాకీస్ సెంటర్లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన 95వ వర్ధంతిని ఎంసిపిఐ(యు) పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగాలు యువతకు చిరస్థాయిగా స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.
అతను చిన్న వయసులోనే రాజగురు , సుఖీదేవ్ తపర్ల తో కలిసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, యువతలో విప్లవ చైతన్యం నింపారని గుర్తుచేశారు. భగత్ సింగ్ మరణం దేశంలో స్వాతంత్ర్యోద్యమానికి కొత్త ఊపు తీసుకువచ్చిందని అన్నారు.
ప్రస్తుతం దేశంలో పేదరికం, నిరుద్యోగం, దోపిడి వంటి సమస్యలు కొనసాగుతున్నాయని, అమరుల ఆశయాలు ఇంకా నెరవేరలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల బడుగు బలహీన వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.
అందుకే భగత్ సింగ్ చూపిన మార్గంలో యువత ముందుకు వచ్చి



సామాజిక న్యాయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పసులేటి వెంకటేష్, ఆరెపల్లి రమేష్, సతీష్, పోషన్న, షేక్ మహ్మద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# త్యాగధనుల బాటలో పయనిద్దాం -- నవసమాజాన్ని నిర్మిద్దాం

నిజామాబాద్ మార్చ్23:( విజన్ ఆంధ్ర ) త్యాగం అగ్నిజ్వాలగా దహించుకుంటూ, దేశభక్తి దీప్తిగా వెలుగొందుతూ, స్వేచ్ఛ స్వప్నాన్ని సాకారం చేయాలనే అచంచల సంకల్పంతో నవయౌవనాన్ని అర్పించిన విప్లవ వీరులు భగత్ సింగ్, శివరామ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్ థాపర్ ల త్యాగాల పోరాట స్ఫూర్తితో సమాజంలో న్యాయం, సమానత్వం, దేశభక్తి విలువలను పరిరక్షిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. స్వేచ్ఛ కోసం ఉరికంబాలను సైతం చిరునవ్వుతో ఆలింగనం చేసిన విప్లవ మహావీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి (షాహిద్ దివస్) సందర్భంగా సత్యశోధక్ పాఠశాలలో వారి చిత్రపటాలకు ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణచివేతకు ఎదురు నిలిచి, న్యాయం కోసం నిర్భయంగా పోరాడిన ఈ మహనీయుల త్యాగాలు భారత స్వాతంత్ర్య చరిత్రలో అజరామరమైనవని పేర్కొన్నారు. వారి విప్లవాత్మక ఆలోచనలు, దేశభక్తి భావాలు నేటి యువతకు



దిశానిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. అమరవీరుల ఆశయాలను ఆచరణలో నిలబెట్టడం, సమాజంలో సమానత్వం, న్యాయం, బాధ్యతను పెంపొందించడం ద్వారానే వారికి నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. యువత దేశభక్తిని ఆచరణలో చూపిస్తూ సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి



స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 23, (వి జన్ ఆం ధ్ర) : బ్రి టిష్ సైన్యా న్ని గడగడ లాడించిన భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్స్ అధ్యక్షుడు ఎదునూరి రమేష్, సీనియర్ పాత్రికేయులు అక్కెనపల్లి అంజయ్య అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని మోడల్ కాలనీలో భగత్ సింగ్, రాజ్ గురు, సుగదేవ్ ల 95వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రప టానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో యువతరం భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంక సుందర్ సింగ్, చిన్న రమేష్, రాజు, అమరేందర్ రెడ్డి, బాలు, లక్ష్మణ్, బిక్షపతి పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: ఏఎస్ఐ భూపతిరెడ్డి

?మర్పల్లి, మార్చి 23 (విజన్ ఆంధ్ర ) : వాహనదారులు విధిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని మర్పల్లి ఏఎస్ఐ భూపతిరెడ్డి సూచించారు. సోమవారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు పలు సూచనలు, సలహాలు అందించారు.?ఆయన మాట్లాడుతూ.. ప్రయాణాల్లో అప్రమత్తత చాలా అవసరమని, స్వల్ప అజాగ్రత్త ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు తమ వాహనాల్లో ప్యాసింజర్లను పరిమితికి మించి ఎక్కించుకూడదని, ఓవర్ లోడింగ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు.?ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అతివేగం మరియు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే అనర్థాలను ఆయన వివరించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.?ఆటోల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను చేరవేస్తే జరిమానాలు విధిస్తామన్నారు.?ప్రతి వాహనదారుడు తమ వద్ద ఆర్సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను సిద్ధంగా ఉ ంచుకోవాలని సూచన చేశారు
?అతివేగం ప్రమాదకరం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం బాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయానికి ఎదురు నిలబడటమే భగత్ సింగ్‌కు నిజమైన నివాళి: ఉమా మహేష్

**- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా 95వ వర్ధంతి వేడుకలు**

**- యువత సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపు**

జగద్గిరిగుట్ట, మార్చి 23 (విజన్ ఆంధ్ర): విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్, భగత్ సింగ్ మార్గ్‌లో ఉన్న భగత్ సింగ్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, నేటి యువత కుల, మత రాజకీయాలకు దూరంగా ఉండి భగత్ సింగ్ ఆశించిన సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను నిరంతరం ప్రశ్నిస్తేనే ప్రజల్లో చైతన్యం పెరిగి హక్కులు కాపాడబడతాయని పేర్కొన్నారు. అదే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లకు ఇచ్చే గొప్ప నివాళి అని అన్నారు. దేశం నుండి బ్రిటిష్ పాలన వెళ్లిపోయిన తర్వాత కూడా సామాన్య ప్రజలు దోపిడీకి గురి కాకుండా, సహజ సంపదలు ప్రజలకే చెందాలని భగత్ సింగ్



ఆశయమని తెలిపారు. నూనుగు మీసాల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప విప్లవకారుడిగా ఆయనను కొనియాడారు. ఈ సందర్భంలో కొందరు చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, త్యాగాలు చేయని వ్యక్తులను యువత ఆదర్శంగా తీసుకోవడం దురదృష్టకరమని విమర్శించారు. యువతలో స్ఫూర్తి నింపిన కొమరం భీమ్, ఛత్రపతి శివాజీ, అశ్ఫాకుల్లా ఖాన్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల చరిత్రను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులు, మేధావులు, ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ప్రజలు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతే మళ్లీ బానిసత్వంలోకి జారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. అందుకే విప్లవ వీరుల చరిత్రను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కే. స్వామి అధ్యక్షత వహించగా, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, శాఖ కార్యదర్శులు సహదేవరెడ్డి, నరసింహారెడ్డి, రవి, యువజన సంఘం నాయకులు మజ్జి గౌరీ, మారెప్ప, సోమయ్య, సామెల్, ఆశప్ప, ఇమామ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయమంటే అరెస్టులా.?

## – బీజేపీ నేత మున్నూరు శ్రీకాంత్ ఆగ్రహం

చేవెళ్ల,మార్చి 23 (విజన్ ఆంధ్ర): హామీలు అమలు చేయమంటే అరెస్టులు చేస్తారా? మీ అరెస్టులకు బెదరం, రెట్టింపు ఉత్సాహంతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం అని బీజేపీ చేవెళ్ల మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ అన్నారు. సోమవారం అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టగా, శ్రీకాంత్‌తో పాటు సీనియర్ నాయకుడు బర్ల కృష్ణ యాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ చర్యలకు దిగిందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. హామీల అమలు కోరితే నాయకులను అరెస్టు చేయడం హేయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు ఎక్కువకాలం నిలవవని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని పేర్కొన్నారు.

# వడ్డెర సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

## - చిప్పలపల్లిలో అభివృద్ధి దిశగా ముందడుగు

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలోని వడ్డెర కాలనీలో వడ్డెర సంఘ భవన నిర్మాణానికి ఈరోజు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మా చిట్టి లక్ష్మణ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎల్లం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోమటి రాజమల్లు, వడ్డెర సంఘ నాయకుడు రాములు మరియు గ్రామ పాలకవర్గ సభ్యులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వడ్డెర సంఘ భవనం నిర్మాణం ద్వారా కాలనీలోని ప్రజలకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రతి వర్గానికి మౌలిక



సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ ఈ భవనం నిర్మాణం వడ్డెర సంఘానికి ఎంతో ఉపయోగకరంగా ఉండబోతోందని, సామాజిక ఐక్యతకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

## రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలపై

# అసెంబ్లీలో హాట్ టాపిక్

కుత్బుల్లాపూర్, మార్చి 23 (విజన్ ఆంధ్ర): తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు 2026--27లో ఐదవ రోజు జరిగిన ప్రశ్నోత్తరాల సందర్భంగా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్, పెండింగ్ బకాయిల అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఈ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వేలాది రిటైర్డ్ ఉద్యోగులు తమకు రావాల్సిన బకాయిల కోసం నిరసనలు, ధర్నాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. 30--40 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలో నిబద్ధతతో పనిచేసిన ఉద్యోగులకు అందాల్సిన ప్రయోజనాలను చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం వల్ల వారిలో తీవ్ర ఆందోళన, అభద్రత భావం నెలకొంటోందన్నారు. ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులను చిన్నచూపు చూస్తోందని విమర్శించిన ఆయన, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. ముఖ్యంగా సీపీఎస్ (జూనా) స్థానంలో ఓపీఎస్ (పాతా) విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించినా, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ అంశంపై స్పష్టత లేకపోవడాన్ని ప్రశ్నించారు. గతంలోనే సుమారు రూ. 10 వేల కోట్ల మేర బకాయిలు ఉన్నట్లు ప్రభుత్వం అంగీకరించిందని, నెలకు రూ. 700 కోట్లు చెల్లిస్తామని చెప్పిన హామీ అమలుపై సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రిటైర్డ్ ఉద్యోగులు తమ హక్కుల కోసం కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని అన్నారు. ఇక, బకాయిల చెల్లింపులు ఆలస్యం కావడంతో పలువురు రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటూ మరణించిన ఘటనలను కూడా ప్రస్తావించారు. ఖమ్మం జిల్లాకు చెందిన మైసయ్య అనే మాజీ పోలీసు ఉద్యోగి, అలాగే జనగామ జిల్లాకు చెందిన శ్రీనివాస్ వంటి సంఘటనలు ప్రభుత్వ వైఖరికి ఉదాహరణలని తెలిపారు. కొన్ని సందర్భాల్లో నాయకుల జోక్యంతోనే బకాయిలు చెల్లింపులు జరుగుతున్నాయని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి, రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేసేలా బెనిఫిట్స్, బకాయిల చెల్లింపులపై స్పష్టమైన విధానం ప్రకటించాలని ఆయన కోరారు.

# అర్హత గల వృద్ధులకు పింఛను మంజూరు చేయాలి

వెంకటాపురం నూగూరు మార్చి 23 (విజన్ ఆంధ్ర) : వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో సోమవారం ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాసం రమేష్ మాదిగ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పాలించినటువంటి బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పింఛను కి అర్హులైన వారికి పింఛన్ ఇవ్వకపోవడం దుర్మార్గమని గ్రహించి బిఆర్ఎస్ పార్టీకి ఓటమిపరంగా బుద్ధి చెప్పారు అని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికలాంగులు, వృద్ధులకు, వితంతువులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పింఛన్ కి అర్హులైన లబ్ధిదారులకు కొత్తగా పింఛన్ ప్రభుత్వం ఇస్తుందని అదేవిధంగా పింఛన్ వచ్చే లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వికలాంగులకు 6000 రూపాయలు వృద్ధులకు వితంతువులకు 4వేల రూపాయలు ఇస్తామని. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది,ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలను అమలు చేయకపోవడం చాలా బాధాకరం అన్నారు.



ప్రజల పట్ల విశ్వాసం చూపించి అర్హత గల వారికి పింఛన్స్ అమలుపరచాలని పింఛన్ అమలు పరచని యెడల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నాలు ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడి చేస్తామని మాట్లాడారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ యాసం మహేష్ మాదిగ మల్లికార్జున మాదిగ గుడ్డేటి నాగరాజు మాదిగ తిప్పనపల్లి సంపత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు భగత్ సింగ్‌కు చేవెళ్లలో ఘన నివాళి

## - అధికారికంగా వర్ధంతి నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

చేవెళ్ల,మార్చి 23 (విజన్ ఆంధ్ర): దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు భగత్ సింగ్ అని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ... చిన్న వయస్సులోనే దేశం కోసం ఉరికొయ్యను ముద్దాడిన మహనీయుడు భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజగురులను బ్రిటిష్ ప్రభుత్వం దారుణంగా ఉరితీసిందని, వారి త్యాగం యువతను స్వాతంత్ర్య ఉద్యమంలోకి ప్రేరేపించిందన్నారు. పేదల, బడుగు బలహీన వర్గాల కోసం వారు ప్రాణాలు అర్పించారని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో పేదలు మరింత పేదరికంలోకి నెట్టివేయబడుతుండగా, ధనికులు సంపద పెంచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్య, వైద్యం అందక పేదలు ఇబ్బందులు పడుతున్నారని, ఇవి అంగడిలో సరుకులుగా మారాయని విమర్శించారు. భగత్ సింగ్ కలలుగన్న సంపూర్ణ స్వరాజ్యం సాధించాలంటే పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, నాయకులు ఇర్ఫాన్, మాల చందు, మొయినాబాద్ మండల అధ్యక్షుడు రిశ్వంత్, చరణ్ గౌడ్, విష్ణు కుమార్, నితీష్, నిఖిల్, అక్షయ్, నవీన్, లోకేష్, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

# జనవాసాల గృహాల మధ్యనే ప్రైవేట్ ఆస్పత్రి వ్యర్థ పదార్థాలు చెత్త

## –ఆస్పత్రి వెనుకనే పడేస్తున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు
## –రోగాల బారిన పడుతున్నామని చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజల విజ్ఞప్తి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 23 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని నాగారం రోడ్డులోని ఒ ప్రైవేట్ ఆసుపత్రిలో రోగులకు ఉపయోగించిన మెడికల్ పరికరాలు వ్యర్థ పదార్థాలు చెత్తను ప్రత్యేకముగా బయటికి తరలించాలి. కాని ఆస్పత్రి నిర్వహకులు నిర్లక్ష్యంగా ప్రజల ప్రాణాలకు హాని కలుగుతుందనే ఆలోచన లేకుండా జనవాసాలు ఉండే నివాస గృహాల మధ్య ఆసుపత్రి వెనుక పడేస్తున్నారు. దీంతో దుర్వాసనతో పాటు దోమలు వ్యాప్తి చెంది కాలనీవాసులు,



రోడ్డుపై నడిచే వారు రోగాల బారిన పడుతున్నామని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఈ సందర్భంగా నాగారం రోడ్ లో స్థానిక ఒక ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాహకులు రోగులకు ఉపయోగించే వైద్య పరికరాలు, వ్యర్థ పదార్థాలు మరియు ఆసుపత్రి చెత్తను ప్రతిరోజు చెత్త వాహనాలలో తరలించాలని నిబంధనలు ఉన్న ఏమాత్రం పట్టించుకోకుండా ఆస్పత్రి వెనుకనే జనవాసాల గృహాల మధ్య పడేస్తున్నారు ఇంత జరుగుతున్న పురపాలక సంఘ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. వెంటనే బయట పడేస్తున్న వ్యర్థాలను తొలగించాలని ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని పట్టణంలో ఉన్న అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో వ్యర్థ పదార్థాలు ఎక్కడెక్కడ పడేస్తున్నారో ఎక్కడకి తరలిస్తున్నారని తెలుసుకొని తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు రోగాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి చుట్టూ శానిటేజింగ్ చేయించాలని పట్టణ ప్రజలకు పురపాలక పాలకవర్గాన్ని అధికారులను పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## కీ.శే పులకుర్తి తిరుమల్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు

అలంపూర్ మార్చి 23 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో కీర్తి షాపింగ్ మాల్ ఎదుట ఏర్పాటు చేసిన ప్రజా నేత, రాజకీయ గురువు కీర్తిశేషులు పులకుర్తి తిరుమల్ రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అయిజ పట్టణ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

ఈ సందర్భంగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ

మా రాజకీయ గురువు కీర్తిశేషులు పులకుర్తి తిరుమల్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా నేర్పిన విలువలు, ప్రజా సేవ నిరంతరం మా వెంటనే ఉంటాయని, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది, ఆయన ఆశయాలను లక్ష్యాలను తూచ తప్పకుండా పాటిస్తూ ప్రజల కోసం పనిచేస్తామని, ఆయన ఆశయాలే మాకు ఆదర్శవంతమని ,మా గురువు ఆశయాలను పాటించి ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ (న్యాయవాది)నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భైంసా గణేష్ నగర్ బస్తీలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి కమిటీ ఎన్నిక



భైంసా మార్చ్ 23:విజన్ ఆంధ్ర : భైంసా లోని గణేష్ నగర్ మున్నూరు కాపు సంఘంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.. హిందూ సమ్మేళన సమితి నిర్వహణ అధ్యక్షుడిగా తోట రాము, ఉపాధ్యక్షులు అల్లెం సుదర్శన్ , కార్యదర్శిగా దొంతుల సురేష్, కోశాధికారిగా కొజ్జోల్ల గణపతి, సహకార్య దర్శిగా కనికరం పోశెట్టి తదితరులు బాధ్యతలు చేపట్టారు, గణేష్ నగర్ బస్తి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.. ఈ సమావేశంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా సహకార్యవాహ ఉప్పు అరుణ్ రాజ్ గారు పాల్గొన్నారు....

# బూర్గంపాడు పంచాయతీలో 'నిధుల' గోలీమాల్?

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 23( విజన్ ఆంధ్ర ) : బూర్గంపాడు గ్రామ పంచాయతీలో నిధుల వినియోగంపై అక్రమాలు జరిగాయంటూ సోమవారం జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదు అందింది. దిశ, బూర్గంపాడు: బూర్గంపాడు గ్రామ పంచాయతీలో నిధుల వినియోగంపై అక్రమాలు జరిగాయంటూ సోమవారం జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదు అందింది. పంచాయతీ కార్యదర్శి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ నిధులను దారి మళ్లించారని బూర్గంపాడు మాజీ ఉపసర్పంచ్ చిప్పా సుధాకర్ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. కొత్తగూడెంలో జరిగిన 'ప్రజావాణి' కార్యక్రమంలో చిప్పా సుధాకర్ స్వయంగా కలెక్టర్ను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. గత సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత, పంచాయతీ పాలన ప్రత్యేక అధికారుల చేతుల్లోకి వెళ్ళిన సమయాన్ని ఆసరాగా చేసుకుని భారీగా నిధులు ఖర్చు చేసినట్లు కార్యదర్శి రికార్డుల్లో చూపించారని ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయతీలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగకపోయినా, జరిగినట్లుగా చూపిస్తూ లక్షల రూపాయల నిధులు ఖర్చు చేశారు. నిబంధనల ప్రకారం.. ఉండాల్సిన ఎంబీ రికార్డులు లేకుండానే లక్షల రూపాయల బకాయిలు ఉన్నట్లు రికార్డుల్లో చూపించడం వెనక పెద్ద కుంభకోణం దాగి ఉందని ఆయన పేర్కొన



విచారణకు కలెక్టర్ అంకిత్ ఆదేశం.. ఈ ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్, నితిన్ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. పంచాయతీ నిధుల వినియోగంలో అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రికార్డులు లేకుండా ఇష్టానుసారంగా నిధులు ఖర్చు చేయడం చట్టవిరుద్ధమని, దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని మాజీ ఉపసర్పంచ్ చిప్పా సుధాకర్ పేర్కొన్నారు. ఈ విచారణతో బూర్గంపాడు. పంచాయతీలో అసలు ఏం జరిగిందనే విషయాలు వెలుగులోకి రానున్నాయి.

# కలెక్టరేట్ వద్ద టీపిటిఎఫ్ నిరసన ప్రదర్శన

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 23 తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలనే ప్రధాన డిమాండ్ తో పాటు ఉపాధ్యాయుల ఇతర ఆరు డిమాండ్ల సాధన కొరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం(ఐడిఓసి)ఎదుట మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించబోయే నిరసన ప్రదర్శనకు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో మధ్యాహ్నం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ! ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కొరకు అధికార పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా,రాష్ట్ర విద్యా కమిషన్ రిపోర్టు కనుగుణంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని,పిఆర్సి ఫిట్మెంట్ను వెంటనే ప్రకటించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని, రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాలను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలని, సిపిఎస్



ను రద్దు చేయాలని,2003 డిఎస్సి టీచర్లకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, టీచర్ల పెండింగ్ బిల్లులు,పెండింగ్ డీఏలు విడుదల చేయాలని,విద్యా రంగంలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయ వ్యవస్థను రద్దు చేయాలని,వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్స్,గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని సిఆర్టి లకు, రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లకు నగదు రహిత వైద్య సదుపాయాన్ని కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు టి.రామారావు, కె.ఎర్రయ్య,బి.వీరన్న, ఎం. శ్రీనివాసరావు ,కె.బిక్షమయ్య, ఎం.రాంబాబు, కె.రమేష్, బి.శ్రీవాణి, జానయ్య పాల్గొన్నారు.

# డాక్టర్ కవితా రెడ్డిని సన్మానించిన రెడ్డి సంక్షేమ సంఘం

నిజామాబాద్ మార్చ్ 23:( విజన్ ఆంధ్ర) ఇటీవల ××ఎఖీఔ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కవిత రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో 369 రెడ్డి సంక్షేమ సంఘం నిజామాబాద్ అధ్యక్షుడు గాదరి సంజీవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోతే నవీన్ రెడ్డి, కోశాధికారి అరికెల శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వినోద్ రెడ్డి సలహా దారులు నాగిరెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మత్తు వదిలి.. ప్రగతి వైపు!

పెన్ పహాడ్, మార్చి 23 ( విజన్ ఆంధ్ర, ప్రతినిధి): క సామాజిక మార్పుకు నిలువెత్తు సాక్ష్యం. మద్యం మహమ్మారితో చితికిపోతున్న సంసారాలను చూసి చలించిన ఆ గ్రామ సర్పంచ్, పాలకవర్గం ఒక చారిత్రాత్మక నిర్ణయంతో వార్తల్లో నిలిచారు. మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది.

**మద్యంపై సమరశంఖం**

గ్రామ అభివృద్ధి కేవలం సిమెంట్ రోడ్లతోనే రాదని, ప్రజల ఆరోగ్యకరమైన జీవనశైలితోనే సాధ్యమని నమ్మిన సర్పంచ్ పొనుగోటి నరేందర్, పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామంలో మద్యపానాన్ని సంపూర్ణంగా నిషేధిస్తున్నట్లు తీర్మానం చేశారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న ఉద్దేశ్యం -- గ్రామ ఆర్థిక పరిపుష్టి మరియు కుటుంబాల సౌభాగ్యం.

**జనమే సాక్ష్యం.. ప్రతిజ్ఞే ఆయుధం**

## 'చెట్ల ముకుందాపురం' సంచలన నిర్ణయం
## మద్యం రహిత గ్రామంగా తీర్మానం..
## సర్పంచ్ పొనుగోటి నరేందర్ సాహసోపేత అడుగు!

తీర్మానం చేయడమే కాకుండా, ఊరి ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తెచ్చి వారితో తీర్మాన ప్రతిజ్ఞ చేయించారు. "మా ఊరి మట్టి సాక్షిగా.. మేము మద్యాన్ని ముట్టము, మా గ్రామాన్ని ఆదర్శంగా నిలుపుతాము" అంటూ గ్రామస్తులు చేసిన ప్రతిజ్ఞ అక్కడి వాతావరణాన్ని భావోద్వేగభరితంగా మార్చింది. ఈ అరుదైన దృశ్యాన్ని చూసి స్థానికులు సర్పంచ్ నరేందర్ పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

**మండల వ్యాప్తంగా మారుమోగుతున్న పేరు**

సాధారణంగా ఎన్నికల సమయంలో మద్యం ఏరులై పారే రోజుల్లో, ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకోవడం సామాన్యమైన విషయం కాదు.



దీంతో చెట్ల ముకుందాపురం పేరు మండల వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. "సర్పంచ్ అంటే ఇలా ఉండాలి.. ఊరి బాగు కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి" అంటూ ఇతర గ్రామ ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు. మద్యం రహిత గ్రామంగా అవతరించబోతున్న చెట్ల ముకుందాపురం, మిగిలిన గ్రామాలకు ఒక దిక్సూచిలా నిలుస్తోంది. మరిన్ని గ్రామాలు ఈ బాటలో నడిస్తే 'బంగారు భవిష్యత్తు' మన సొంతం కావడం ఖాయం. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండమీది భవాని, వార్డు మెంబర్స్ అనంతుల రామకృష్ణ, గడ్డం నవ్య, వాస సంధ్య, సూరపల్లి సైదులు,ఎర్రమళ్ళ సన్నీ, గడ్డం శంకర్, వాస కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## హున్సా లో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం...



బోధన్, మార్చి 23(విజన్ ఆంధ్ర) : బోధన్ డివిజన్ సాలూర మండలంలోని హున్సా సహకార సంఘం వద్ద టీజీ మార్కెఫెడ్, ఎన్సీసీఫ్ వారి ఆధ్వర్యంలో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. సోమవారం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని బోధన్ ఏఎంసీ చైర్మన్ చీల శంకర్ చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభింపజేశారు. ఈ కార్యక్రమంలో హున్సా సర్పంచ్ మర్కల్ శివకుమార్, ఖాజాపూర్ సర్పంచ్ చింతం నాగయ్య, మందర్న సర్పంచ్ రావుబా సావిత్రి గంగాధర్, ఏఎంసీ వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు బి.రవి, మండల నాయకులు చిద్రపు అశోక్, వినోద్ రావు, నరేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు. రైతులు తాము పండించిన పంటను తక్కువ ధరకు దళారులకు అమ్ముకుని మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి 5875రూపాయల మద్దతు ధర పొందాలని సంఘ కార్యదర్శి హన్మంత్ రావు ఈ సందర్బంగా రైతులకు సూచించారు.

## ముఖ్యమంత్రి రైతు భరోసా నిధుల విడుదల

**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించిన రైతులు**

అలంపూర్ మార్చి 23 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ కేంద్రంలోని రైతు వేదిక నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 'రైతు భరోసా' యాసంగి నిధులను విడుదల చేశారు. అదేవిధంగా సిద్దిపేట జిల్లా నార్మెట్ట గ్రామంలో ఆయిల్ పామ్ మిల్లును వారు ప్రారంభించారు. ఈ ఘట్టాన్ని పురస్కరించుకొని, అయిజ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని, కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉత్తనూర్ జయన్న, సర్పంచులు జనార్ధన్, బజారి, ముఖ్య నాయకులు గాల్ రెడ్డి, శ్రీ రాముడు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొని ముఖ్యమంత్రి నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# అక్రమ ఇటుక బట్టీలపై చర్యలు కోరుతూ కలెక్టర్‌కు ఫిర్యాదు

**- పోతుగల్‌లో వలస కూలీల దుస్థితి వెలుగులోకి**



విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో అనుమతులు, మౌలిక వసతులు లేకుండా నిర్వహిస్తున్న రెండు ఇటుక బట్టీలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తోట ధర్మేందర్ మాట్లాడుతూ, గ్రామంలోని ఎల్లమ్మ గుడి సమీపంలో సుమారు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిలో ఒక ఇటుక బట్టి గత ఐదు సంవత్సరాలుగా కొనసాగుతుందని తెలిపారు. ఈ బట్టీని నిజామాబాద్‌కు చెందిన దారం సోత్ బాబురావు నిర్వహిస్తూ, ఒడిశా రాష్ట్రం నుంచి వలస కూలీలను తీసుకువచ్చి పనిచేయిస్తున్నారని ఆరోపించారు. అలాగే, పోతుగల్ గ్రామంలోని బీరప్ప గుడి సమీపంలో మరో ఇటుక బట్టి దాదాపు 15 సంవత్సరాలుగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ రెండు బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికులకు తగిన మౌలిక వసతులు, వైద్యం, విద్య, సరైన నివాస సౌకర్యాలు కల్పించకుండా బలవంతంగా పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల ఒక ఘటనలో సరైన డ్రైవింగ్ అనుభవం లేని కార్మికుడిని ట్రాక్టర్ నడపమని ఒత్తిడి చేయడంతో ప్రమాదం చోటుచేసుకుని, ఒకరు ప్రాణాలు కోల్పోయినట్టు తెలిపారు. ఈ ఘటనను యజమానులు స్థానిక అధికారుల సహకారంతో దాచిపెట్టేందుకు ప్రయత్నించినట్టు ఆరోపించారు. ఇక, ఇటుక బట్టీల నిర్వహణలో భాగంగా మానేరు కాలువ బి-17ను మూసివేయడం వల్ల వ్యవసాయ భూములు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, అలాగే అధికంగా మట్టి తవ్వడం వల్ల పర్యావరణానికి కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ధర్మేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి అక్రమంగా కొనసాగుతున్న ఈ రెండు ఇటుక బట్టీలను వెంటనే తొలగించి, యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వలస కార్మికులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.

# ఆరు గ్యారంటీలు అడిగితే అక్రమ అరెస్టులా....

**- భాజపా మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి.**

**- భాజపా మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి,బీజేవైఎం నాయకులు అగ్గి ప్రవీణ్ గౌడ్ లను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు.**

నందిగామ:మార్చ్ 23(విజన్ ఆంధ్ర న్యూస్): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేస్తారా.... అంటూ నందిగామ మండల భాజపా అధ్యక్షుడు వడ్ల అరవింద్ చారి అక్రమ అరెస్టును ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని ప్రశ్నించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పిలుపు మేరకు నిర్వహించిన చలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా నందిగామ ఎస్ఐ దేవరాజ్,మరియు పోలీసులు స్థానిక మండల భాజపా అధ్యక్షుడు వడ్ల అరవింద్ చారి, బీజేవైఎం నాయకులు అగ్గి ప్రవీణ్ గౌడ్ లను సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును అణచివేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా మోసమయ్యాయని విమర్శించారు. మహిళలకు నెలకు 2500 ఆర్థిక సహాయం,పెన్షన్లు 2000 నుంచి 4000కి పెంపు,తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీలు,రైతులకు హామీలు, ఫీజ్ రీయింబర్స్‌మెంట్,ఉద్యోగాలు,రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లు అన్ని హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.
గ్యారంటీలు అమలు చేయమంటే అరెస్టులా? ప్రశ్నిస్తే నిర్బంధాలా?"అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నైతిక హక్కు కోల్పోయిందని,ముఖ్యమంత్రి వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అరెస్టులు నిర్బంధాలతో బీజేపీని ఆపలేరని,ప్రజల కోసం పోరాటం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు..అరెస్టు అయిన వారిలో మండల కార్యదర్శి మల్లేష్,బిజెవైఎం నాయకులు ప్రవీణ్ గౌడ్ మరియు నాయకులను అరెస్టు చేయడం జరిగింది.

## కడప ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన ఏ. మురళి

కడప,మార్చి23 (విజన్ ఆంధ్ర) కడప నూతన ఆర్డీవోగా ఏ.మురళి సోమవారం ఉదయం కడప రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల జరిగిన డిప్యూటీ కలెక్టర్ల బదిలీల్లో భాగంగా కడపలో పనిచేస్తున్న ఆర్డీవో జాన్ ఎర్విన్ బదిలీ అయ్యారు. దీంతో నెల్లూరు జిల్లాలో పీఏ టూ స్పెషల్ కలెక్టర్ గా పనిచేస్తున్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం కడప ఆర్డీవోగా నియమించడంతో ఆ మేరకు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సూపరింటెండెంట్ లు, అధికారులు, రెవెన్యూ సిబ్బంది.. నూతన ఆర్డీవో మురళికి అభినందనలు తెలియజేసారు.



# కల్వకుర్తి బస్టాండ్ అంబలి సేవా కేంద్రంపై వివాదం...

**- చిత్రపటంపై రాజకీయ కలకలం**

**-అంబలి కేంద్రానికి భారీ స్పందన**

**- ప్రజల ప్రశంసలు**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 23 మార్చి 2026: కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన అంబలి, చలివేంద్ర కేంద్రానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. రోజురోజుకీ పెరుగుతున్న ప్రజా స్పందనతో ఈ సేవా కార్యక్రమం పట్టణంలో ప్రశంసలు అందుకుంటోంది. అయితే ఈ సేవా కార్యక్రమంపై రాజకీయ నీడలు కమ్ముకుంటున్నాయని ఆర్యవైశ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన దాత చిత్రపటాన్ని తొలగించాలని ఓ అధికారి, అదే కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్యవైశ్య వర్గానికి చెందిన




ఉద్యోగిపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఆర్యవైశ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. సేవా తత్వాన్ని రాజకీయ కోణంలో చూసి అడ్డంకులు సృష్టించడం బాధాకరమని వారు అంటున్నారు. ప్రజలు చెల్లించే పన్నులతో అమలు చేసే ప్రభుత్వ పథకాలకే రాజకీయ నాయకులు తమ చిత్రపటాలు ఉంచుతుంటే, స్వంత ఖర్చులతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంపై ఎందుకు అభ్యంతరం తెలుపుతున్నారని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.
గతంలో సత్యసాయి సేవా మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్రంలో సత్యసాయి చిత్రపటాన్ని ఉంచి సేవలు అందించినప్పటికీ, అప్పుడు అధికారులు ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం అధికారుల వ్యవహార శైలి పలు అనుమానాలకు తావిస్తున్నదని వారు పేర్కొంటున్నారు.
ఇకపై సేవా కార్యక్రమాలను రాజకీయ రణరంగంగా మార్చకుండా, అన్ని పార్టీ నాయకులు మరియు అధికారులు సహకరించాలని ప్రజలు, ఆర్యవైశ్యులు కోరుతున్నారు.
ఆర్టీసీ కార్మికులు, ప్రయాణికులు అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీరుస్తు ఎంతోమందికి కడుపు నింపుతున్న ఇటువంటి కార్యక్రమాలను ఎవరు కూడా నిలుపుదల చేయవద్దని వారు కోరుతున్నారు.

# ఎంపీ నిధులతో బోర్లు మంజూరు...



కారేపల్లి,మార్చి 23(విజన్ ఆంధ్ర) ఎంపీ నిధులతో గ్రామాలలో నీటి ఎద్దడిని గుర్తించి బోర్లను మంజూరు చేసినట్టు కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు తెలిపారు.కారేపల్లి మండలం లోనీ గ్రామాలలో ఎండాకాలం నీటి సమస్య తీవ్రతరం అవడంతో ఎంపీ రఘురాంరెడ్డికి నీటి సమస్యను వివరించామన్నారు.సానుకూలంగా స్పందించిన ఎంపీ మాదారం,గుంపల్లగూడెం,పేరుపల్లి, చిన్నమడేముపల్లి గ్రామాలకు నాలుగు హ్యాండ్ బోర్లను మంజూరు చేశారన్నారు.ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## బెల్ట్ షాపులకు మద్యం తరలించకుండా తగిన చర్యలు చేపడతాం



**- ఎక్సైజ్ ఎస్సై వసంత లక్ష్మి**

కారేపల్లి,మార్చి 23 (విజన్ ఆంధ్ర) : మండలంలో అక్రమంగా బెల్టు షాపులకు మద్యం తరలించకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వసంతలక్ష్మి అన్నారు.అప్పాయి గూడెంలోనీ ఎక్సైజ్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో తగినంత సిబ్బంది లేరని,ఉన్న కొద్ది మంది సిబ్బందితోనైనా బెల్ట్ షాపులకు ఎలాంటి మద్యం సరఫరా కాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.మండలంలో ఎక్కడైనా గుడుంబా తయారు చేస్తున్న సమాచారం ఉంటే ఎక్సైజ్ కార్యాలయానికి సమాచారం అందించాలని ఈ సందర్భంగా వసంతలక్ష్మి కోరారు.

## మాజీ జడ్పీటిసి సతిమణినికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**- సర్పంచ్ బాబురావు చిత్ర పటానికి నివాళులు**

కారేపల్లి,మార్చి 23(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని భాగ్యనగర్ తండాకు చెందిన సింగరేణి మండల మాజీ జడ్పీటీసీ వాంకుడొత్ జగన్ నాయక్ సతీమణి కి ఇటీవల మోకాళ్ళ సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వెళ్లి వారిని పరామర్శించి,ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు పాత కమలపురం గ్రామ సర్పంచ్ తేజవత్ బాబురావు ఇటీవల గుండెపోటుతో మరణించడంతో సర్పంచ్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.తదుపరి ఆదేగ్రామానికి చెందిన కట్ల ఫకీరయ్య భార్య కట్ల భద్రమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీ సంఘం మండల మాజీ అధ్యక్షుడు ధరవత్ పాండ్య నాయక్,మాజీ మండల రైతుబంధు కన్వీనర్ గుగులోత్ శ్రీను,ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్,స్థానిక నాయకులు టీడీపీ పాత కమలాపురం గ్రామ పంచాయతీ అధ్యక్షులు కొత్త తిరుపతయ్య,కాటన్నీ రామారావు, తోటకూరి తిరుపతయ్య,తోటకూరి వెంకటేశ్వర్లు,కొడిమళ్ల వెంకన్న కొర్ర నాగేశ్వరరావు, తేజవత్ కిషన్,సపావట్ కోటి పాతకమలాపురం యూత్ అధ్యక్షుడు భూక్య నందు,భూక్య రవి, శ్రావణ్,రాజేష్,కోటి,దారావత్ వెంకట్,గిరిజన నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్,బాణోత్ రాజేష్ నాయక్,ఎన్టీఆర్ సేవా సమితి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొత్త వెంకట్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 23 : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్, రామ్ చందర్ రావు పిలుపుమేరకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ అమలుతో పాటు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండతో బిజెపి ఆధ్వర్యంలో సోమవారం రోజున అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా బయలుదేరుతున్న హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులను సోమవారం ఉదయమే స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేసి అక్కన్నపేట పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ సందర్బంగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా బీజేపీ నాయకులను అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామాంచ మహేందర్ రెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్, మాజీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరచారీ, అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్ , మడక రవికుమార్ మరియు హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబును స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని బయలుదేరి



వెళుతున్న బీజేపీ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం అన్యాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అడిగితే ప్రజాస్వామ్యంలో అరెస్టు చేస్తారని ప్రశ్నించారు.

# తొర్రూరు మండల లో డ్రగ్స్ గంజాయి నీ నిర్మూలిద్దాం

**-యువత ను సన్మార్గం లో నడిపిద్దాం.**

**-చర్లపాలెం గ్రామంలో ఎస్సై జి.ఉపేందర్**

తొర్రూరు మార్చ్ 23 (విజన్ ఆంధ్ర) : తొర్రూర్ మండలంలోని డ్రగ్స్ గంజాయి రహితం గా ప్రజలను యువతను సన్మార్గంలో నడిపిద్దామని ఉపేందర్ అన్నారు.

ప్రజలకు యువతకు డ్రగ్స్ గంజాయి పై వచ్చే అనర్థాల నూతేపి వాటి పై అవగాహనపెంపొందించేందుకు పలు ముఖ్యమైన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామ యువత మరియు ప్రజలను సరికొత్త దారిలో నడిపించేందుకు గంజాయి నిర్మూలన కార్యక్రమం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అవగాహన కార్యక్రమం, సైబర్ క్రైమ్‌పై ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.తొర్రూరు మండలం లోని చర్లపాలెం గ్రామం లో జరిగినకార్యక్రమానికి తొర్రూర్ ఎస్సై ఉపేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, వాటి నుంచి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని కోరారు.



అదేవిధంగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో, మొబైల్ ఫోన్లు మరియు ఆన్‌లైన్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు, కాల్స్‌కు స్పందించవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చర్లపాలెం గ్రామ సర్పంచ్ ధర్మారపు మహేందర్ గారు, ఉప సర్పంచ్ జినుగా రవీందర్ రెడ్డి గారు, గ్రామ కార్యదర్శి అశోక్ గారు, వార్డ్ సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, అలాగే ట్రాక్టర్ యూనియన్ సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు, యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామాభివృద్ధి మరియు ప్రజల భద్రత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు.

# నిరంతర విప్లవ ఉత్తేజం షాహిద్,భగత్ సింగ్

**ఘనంగా భగత్ సింగ్ 95 వ వర్ధంతి: టి ఎన్ ఎస్ ఎఫ్, ఐ ఎఫ్ టి యు**

గద్వాల మార్చ 23 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ దగ్గర భగత్ సింగ్ విగ్రహానికి టి ఎన్ ఎస్ ఎఫ్,ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు.

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్,ఐ ఎఫ్ సి యు జిల్లా కార్యదర్శి కార్తీక్, మాట్లాడుతూ

బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతి రేకంగా భారతదేశంలో స్వేచ్ఛ,స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ఉరి కంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, నేటి విద్యార్థి, యువ తకు ఆదర్శ ప్రాయమని విద్యార్థి దశ నుంచే దేశభక్తి భావాలు అలవర్చుకోవాలని అన్నారు.బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీ పీడనల నుంచి విముక్తి కోసం జరిగిన పోరాటంలో భగత్ సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ నినా దంతో స్వేచ్ఛాకాంక్షని రగిల్చి, స్వరాజ్యసాధన పోరాటంలో చిరు ప్రాయంలోనే తన ప్రాణాలను దేశ స్వాతంత్ర్యం కోసం అర్పించారని, ఉరి తాళ్ళను పూలమాలగా స్వీకరించారన్నారు,యువతకి స్ఫూ ర్తి–నిత్య చైతన్య దీప్తి విప్లవ జ్యోతి అని కొనియా డారు.భగత్ సింగ్ ఈ పేరు వింటే చాలు, యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుందని తెలిపారు. ఆయన



ఆశయాలు, ఆలోచనలు, ఆవేశం ఎంతో మంది యువతలో స్ఫూర్తి నింపింది. గొప్ప విప్ల వకారుడిగా, స్వాతంత్ర్య సమర యోధుడిగా, చరిత్రలో నిలిచిపో యిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు.భగత్ సింగ్ పేరు వింటేనే ప్రతి భారతీయుడి రోమాలు నిక్క బొడుచుకుంటాయి అని, చిన్నప్పటి నుంచి విప్లవ భావాలకు ఆకర్షితుడైన భగత్ సింగ్ ను ఆయన పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థి,యువత ఆద ర్శంగా తీసుకోవాలని, వారి ఆశయ సాధనకు కృషి చెయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ ఎస్ ఎఫ్ – జిల్లా కార్యదర్శి ఆనంద్, మహేష్, సామాజిక కార్యకర్త రైల్వే రాజు, ఐఎఫ్టియు నాయకులు శ్రీనివాసులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలో మాదిగల సమగ్రాభివృద్ధికై సదస్సు



వేములవాడ టౌన్ మార్చి 23 ( విజన్ ఆంధ్ర ) మాదిగలు సాధించిన అలుపెరుగని పోరాటాన్ని గౌరవిస్తూ సామాజిక న్యాయ సాధనలో పోరాటం చేసిన యుద్ధ వీరుల ఆత్మగౌరవాన్ని నిలుపుతూ తెలంగాణ కు జ్ఞాన కేంద్రంగా ఉన్న ఉస్మానియా యూనివర్శిటీ మేధో వర్గం సామజిక ఉద్యమాలను ముందుకు తీసుకుపోవడశీలో భాగంగా ఆ భాధ్యతను సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ తీసుకుంటూ అన్ని విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ,మాదిగ ఉపకులాల పోరాటాన్ని అభినందిస్తూ "మాదిగల –మెగా సన్మానం" ఆలాగే మాదిగల సమగ్రాభివృద్ధికి మాదిగల దశ దిశ నిర్ణయించే అంశాలు ఐనా సామాజిక సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అభివృద్ధిని కోరుకుంటూ ఈ నెల 31వ న ఓయూ లో సెమినార్ సదస్సు నిర్వహించబడుతుంది. కావున జిల్లాలోని మాదిగ, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొనాలి అని పిలుపుణిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, నాయకులు అమర్, ఆకాష్, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## లింగన్నపేటలో హరిహర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించినఎస్సై పి. అనిల్ కుమార్



గంభీరావుపేట మార్చి 23 (విజన్ ఆంధ్ర) : గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామ బస్టాండ్ ఆవరణలో సోమవారం రోజున హరిహర యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ను ఎస్సై అనిల్ కుమార్ ఆటో యూనియన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఇంత చక్కటి కార్యక్రమాన్ని 18 సంవత్సరాల నుండి హరిహర ఆటో యూనియన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఇలాంటి అరుదైన కార్యక్రమాలు చేపట్టాలని వారు సూచించారు . ప్రజలకు వేసవికాలంలో దప్పికతో ఇబ్బందులు పడవద్దని ప్రజలకు చల్లని సురక్షిత తాగునీరు ప్రతి ఏటా బస్టాండ్ ఆవరణలో 18 సంవత్సరాల నుండి చలివేంద్రం పెట్టి త్రాగునీరు అందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లం ఉప సర్పంచ్ నర్సింలు వార్డు సభ్యులు మాజీ ఉపసర్పంచ్ దుబాసిరాజు.. హరిహర ఆటో యూనియన్ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీనివాస్,.. ప్రధాన కార్యదర్శి బాపూరావు, కోశాధికారి రాజు,.కాంగ్రెస్ నాయకులు గంగి స్వామి,.. జోగు సురేష్,.. వార్డు సభ్యులు వేణుగోపాల్ నాయకులు చారి.. పాపారావు. లు పాల్గొన్నారు.

# ఈనెల 29 న అంబేద్కర్,పూలె విగ్రహాల విష్కరణ

**- మహనీయుల విగ్రహా ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి.**

**- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటానోళ్ల నర్సింహా మాదిగ**



నందిగామ:మార్చ్ 23(విజన్ ఆంధ్ర న్యూస్) : ఈనెల 29 న పర్వతాపురం గ్రామంలో అంబేద్కర్,పూలె మహనీయుల విగ్రహాల విష్కరణ సభను జయప్రదం చేయాలంటూ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటానోళ్ల నర్సింహా మాదిగ పిలుపునిచ్చారు సోమవారం నందిగామ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నందిగామ మండల అధ్యక్షులు చెన్నగళ్ళ అశోక్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నర్సింహా మాదిగ హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు ఈనెల 29 న పార్వతపూర్ గ్రామంలో జరిగే మహనీయుల విగ్రహా ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ,విశిష్ట అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లు హాజరవుతున్నరన్నారు. ఈ నెల 29 న పార్వతపూర్ గ్రామంలో జరిగే మహనీయుల విగ్రహాల ఆవిష్కరణకు ప్రజాశ్రమిక వాదులు, మేధావులు,నందిగామ మండలంలోని మహాత్మ జ్యోతి రావు పూలె మరియు అంబేద్కర్ వాదులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చెయ్యాలి అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్పీఎస్ నందిగామ మండల నాయకులు శ్రవణ్ కుమార్,సంఘీగూడ గ్రామ నాయకులు బుగ్గ రాములు,రంగాపూర్ గ్రామ నాయకులు కార్మూర్ సాయి,జంగారి రమేష్,వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ త్యాగాలు యువతకు మార్గదర్శకం

**- బిజెపి నాయకుడు అత్తెల్లి అనంత్ రెడ్డి**



చేవెళ్ల,మార్చి 23 (విజన్ ఆంధ్ర): భగత్‌సింగ్ త్యాగస్ఫూర్తి యువతకు మార్గదర్శకమని చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్లలో విప్లవ వీరుడు భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించారు. అనంత్ రెడ్డి మాట్లాడుతూ... దేశ స్వతంత్ర సమరంలో అపార త్యాగం చేసిన విప్లవ వీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని వివరించారు. యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించడంలో ఆయన పాత్ర అపారమని తెలిపారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని చెప్పారు. నేటి తరానికి ఆయన జీవితం ఆదర్శంగా నిలవాలని సూచించారు. సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలని యువతను కోరారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మధుకర్ రెడ్డి, వడ్డే గణేశ్, జైసింహా రెడ్డి, హర్షిత్, రాకేష్, రాఘవేంద్ర చారి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యం పై కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన అంబేద్కర్ యువజన సంగం జిల్లా అధ్యక్షులు బలిగేరా మోజెస్



గద్వాల మార్చి 23 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్సులు నడిపే డ్రైవర్లు నిర్లక్ష్యం వలన చాలామంది ప్రాణాలు పోతున్నాయి అని జిల్లా కలెక్టర్ కి అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం జిల్లా అధ్యక్షులు బలిగేరా మోజెస్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ జిల్లా లో ఉన్న ఆర్టీసీ డ్రైవర్లు ఫోన్లో మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు గద్వాల ఆర్టీసీ డిపో మేనేజర్ కి వివరించిన పట్టించుకోవడంలేదని కలెక్టర్ కి తెలపడం జరిగింది. ఈ విషయం స్పందించిన కలెక్టర్ తక్షణమే ఆర్టీవో కి, డియం కి ఈ రెండు రోజులలో మీటింగ్ అరేంజ్ చేయమని ఆదేశాలు జారి చేయడం జరిగిందని తెలిపారు.

# భైంసా ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ష హిద్ దివా స్ వేడుకలు

బైంసా :మార్చ్ 23:విజన్ ఆంధ్ర : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అమరవీరుల దినోత్సవాన్ని (షహీద్ దివస్) ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన వీరులకు అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. 1931 మార్చి 23న భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసిన దినాన్ని స్మరించుకుంటూ, వారి త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. కె. రఘునాథ్ మాట్లాడుతూ, అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ. రాజు, డా. ఓంప్రకాశ్ అన్నారు.

డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రవికుమార్ అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ జై భీమారావు, డాక్టర్ శంకర్, డాక్టర్



సంతోష్ కుమార్, సురేందర్, శ్రావణ్య, దివ్య, డాక్టర్ కల్పన, రాజయ్య, కిషన్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అమరవీరుల దినోత్సవాన్ని (షహీద్ దివస్) ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన వీరులకు అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నివాళు లర్పించారు. 1931 మార్చి 23న భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసిన దినాన్ని స్మరించుకుంటూ, వారి త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. కె. రఘునాథ్ మాట్లాడుతూ, అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ. రాజు, డా. ఓంప్రకాశ్ అన్నారు.

డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రవికుమార్ అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జై భీమారావు, డాక్టర్ శంకర్, డాక్టర్ సంతోష్ కుమార్, సురేందర్, శ్రావణ్య, దివ్య, డాక్టర్ కల్పన, రాజయ్య, కిషన్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 'ఇసుక' దందా..!!

**➔ఆకేరు, పాలేరు వాగులపై ఇసుక మాఫియా దందా..!**

**➔చూసి చూడనట్టు వదిలేస్తున్న అధికారులు..?**



మరిపెడ,విజన్ ఆంధ్ర : పేరు కు ఇందిరమ్మ ఇండ్ల పేరు.. అక్ర మార్కులది కాసుల వేట! మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామ శివారులోని ఆకేరు,పాలేరు వాగుల సాక్షిగా పగలు, రాత్రి తేడా లేకుండా ప్రకృతి సంపదను కొల్లగొడుతూ, అధికారుల అండదండలతో ఇసుక మాఫియా పచ్చి దోపిడీకి తెరలేపింది. ఇందిరమ్మ ఇళ్లు, సీసీ రోడ్ల నిర్మాణాల పేరు చెప్పుకుంటూ వందల సంఖ్యలో ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తూ, సామాన్యుల కళ్లల్లో మట్టి కొడుతున్నారు. ఈ ఇసుక అక్రమ రవాణా వల్ల గ్రామంలోని రైతులు నరకయాతన అనుభవిస్తున్నారు.వాగుల్లో ఇసుకను అడ్డగోలుగా తవ్వేయడం వల్ల భూగర్భ జలాలు అట్టడుగుకు వెళ్ళిపోయాయి. ఫలితంగా వాగు పరిసరాల్లోని రైతుల బోర్లలో నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయి. అతివేగంగా వెళ్లే ట్రాక్టర్ల నుండి ఎగిరిపడే ధూళి, ఇసుక రేణువుల వల్ల పంట నాణ్యత దెబ్బతింటోందని రైతులు కన్నీరు పెడుతున్నారు. వాగుల స్వరూపమే మారిపోతుండటంతో రానున్న రోజుల్లో సాగు నీరు దొరకక వ్యవసాయం సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు అప్రమత్తమై ట్రాక్టర్లను అడ్డుకోగా, అక్రమార్కులు చెబుతున్న సమాధానాలు విని జనం ముక్కున వేలేసుకుంటున్నారు. "ఇందిరమ్మ ఇళ్ల కోసమే తీసుకెళ్తున్నాం" అని బుకాయిస్తున్న వీరు, అనుమతి పత్రాలు చూపమంటే మాత్రం తోక ముడిచి వెళుతున్నారు, వే బిల్లు ఉండదు.. తహసీల్దార్ పర్మిషన్ లేదు..అయినా వందల ట్రాక్టర్లు మండల కేంద్రానికి యథేచ్ఛగా ఇసుక తరలుతున్నాయంటే, ఈ దోపిడీ వెనుక ఏ ఏ 'పెద్దల' హస్తం ఉందో అర్థం చేసుకోవచ్చు.ట్రాక్టర్ డ్రైవర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్ గ్రామ వీధుల్లో మృత్యుఘంటికలు మోగిస్తోంది. ఇరుకైన రోడ్లపై అతివేగంతో దూసుకెళు తున్న వాహనాలను చూసి చిన్నపిల్లలు,వృద్ధులు భయంతో వణికిపోతున్నారు. పరిమితికి మించి లోడ్ వేయడంతో ఊరి రోడ్లు కాస్తా అధ్వాన్నంగా మారి అస్థిపంజరాల్లా దర్శనమిస్తున్నాయి.

తహసీల్దార్ కార్యాలయం నుండి పోలీసు స్టేషన్ వరకు అందరికీ తెలుసు.. కానీ ఎవరూ పట్టించుకోరు.! అధికారుల మొద్దు నిద్ర.. అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ, రైతుల పొట్ట కొడుతున్న, ఈ ఇసుక మాఫియాపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే, ఉల్లేపల్లి గ్రామస్థుల ఆగ్రహం, ఇది ప్రజా ఉద్యమంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు.వారి వెంట ఉల్లేపల్లి సర్పంచ్ కలమ్మ,ఉప సర్పంచ్ మోర వెంకన్న, మాజీ సర్పంచ్ ప్రభాకర్,శ్రీనివాస్ రెడ్డి, పెద్ద వెంకన్న, కొలిమె ఉప్పలయ్య, వీరన్న, మల్లయ్య, సతిష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు,



## గరికపాటి వ్యాఖ్యాలు ఖండిస్తున్నాం

**-ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్**

**-గరికపాటి వ్యాఖ్యలు వెనుకకు తీసుకోవాలి..**

**-టిపిటిఎఫ్ వేములవాడ మండల ప్రధాన కార్యదర్శి దూస సంతోష్**

వేములవాడ ఆర్ సి మార్చి 23 (విజన్ ఆంధ్ర) : ఆదివారం వేములవాడ పట్టణంలో ధర్మ టీచర్ యూనియన్(డి టి యు)ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్నం భోజనం పై ప్రవచనకర్త గరికపాటి వాక్యాలపై ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ. పాఠశాలల మధ్యాహ్నం భోజనం పై ఆయన వాక్యాలను ఆక్షేపనియమని పేర్కొన్నారు. భారతదేశంలో కోట్లాది పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. జాతీయ, అంతర్జాతీయ పరిశోధన అనంతరం పిల్లల పౌష్టికార భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టారు. ప్రభుత్వ పాఠశాలలో వారానికి మూడు రోజులు గుడ్డు పెట్టడం జరుగుతుంది. కానీ గరికపాటి ప్రభుత్వ పాఠశాల పిల్లలకు గుడ్డు ఇవ్వడంపై ప్రశ్నిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను అవమానించినట్లు మాట్లాడడం నిరుపేదలకు చదువును, ఆహారాన్ని దూరం చేసే కుట్ర. వెంటనే ఆయన వాక్యాలను వెనక్కి తీసుకోవాలి. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించడం జరిగింది. అనంతరం టిపిటిఎఫ్ వేములవాడ మండల ప్రధాన కార్యదర్శి దూస సంతోష్ మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి చేసిన వ్యాఖ్యలు అనుచితమని, అవి పిల్లల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం అనేది అంతర్జాతీయ అమలవుతున్న పథకం. ఇది భారతదేశంలో ఆహార భద్రత చట్టంలో భాగం. దీన్ని మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలని, మరింత బడ్జెట్ ను కేటాయించి పిల్లలకు పౌష్టికాహార భద్రతను కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిటియు జిల్లా గౌరవ సలహాదారు మారంపల్లి రాజయ్య, జిల్లా కో-కన్వీనర్స్ గొట్టిముక్కల శేఖర్, మల్యాల రామస్వామి, బిటిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దీకొండ విజయ్ కుమార్,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యారం లక్ష్మీనారాయణ, బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ వర్గాల అభివృద్ధికి వీర్లపల్లి శంకర్ నాయకత్వం ఎంతో దోహదపడుతుంది

**- కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.**

**- కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్,షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఘనంగా సన్మానించిన విశాల శ్రవణ్ రెడ్డి**



నందిగామ:మార్చ్ 23(విజన్ ఆంధ్ర న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఓబీసీ వర్గాల ప్రజల అభివృద్ధికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వం ఎంతో దోహదపడుతుందని కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్‌గా నియమితులైన షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గాంధీభవన్ లో సోమవారం అట్టహాసంగా ఓబీసీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆయనను కలుసుకొని ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీకి, ముఖ్యంగా ఓబీసి వర్గాల అభివృద్ధికి శంకర్ నాయకత్వం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి సమర్థవంతంగా పరిష్కరించడంలో ఆయనకు ఉన్న అనుభవం,కృషి ఈ కొత్త బాధ్యతలో మరింత ప్రతిఫలిస్తుందని తెలిపారు.అదేవిధంగా ఈ పదవిలో విజయవంతంగా పనిచేసి పార్టీకి,ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# అక్రమ షెడ్డులో వైన్ షాప్ నిర్వహణ

**ఎక్సైజ్ అనుమతులపై జీడిమెట్లలో ఆగ్రహ జ్వాలలు**

**అధికారుల నిర్లక్ష్యంపై కాలనీవాసుల ఆగ్రహం**

**అనుమతుల్లేని నిర్మాణంలో మద్యం విక్రయాలు కొనసాగుతుండగా ప్రజల ఆందోళన**

**మూడు వారాలుగా ఫిర్యాదులు చేసినా స్పందన లేదు**

**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనలు**

**జీడిమెట్లలో అక్రమ వైన్ షాప్‌పై అధికారుల మౌనం**



కుత్బుల్లాపూర్, మార్చి 23 (విజన్ ఆంధ్ర): జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని సుచిత్ర వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో గల వెన్నెలగడ్డ ప్రాంతంలో అనుమతుల్లేకుండా నిర్మించిన షెడ్డులో వైన్ షాప్ నిర్వహణ జరుగుతుండటంపై స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిర్మాణానికి ఎటువంటి అధికారిక అనుమతులు లేకపోయినా, ఎక్సైజ్ శాఖ నుంచి లైసెన్స్ ఎలా మంజూరయ్యిందన్న అంశం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం, గత మూడు వారాలుగా డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ శాఖ అధికారులకు వరుసగా ఫిర్యాదులు అందజేసినా స్పందన లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. వైన్ షాప్ షెడ్డు నిర్మాణం జరుగుతున్నప్పటినుండి ప్రతి సోమవారం కుత్బుల్లాపూర్ జోన్ కార్యాలయాన్ని ఆశ్రయించి సమస్యను వివరించినా, అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గత సోమవారం జోనల్ కమిషనర్ స్వయంగా స్థలాన్ని పరిశీలిస్తానని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని స్థానికులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అసహనానికి గురైన కాలనీవాసులు సోమవారం ఫిర్యాదు లేఖలతో జోన్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు.“అనుమతుల్లేని షెడ్డులో వైన్ షాప్ నిర్వహణ ఎలా సాధ్యమవుతోంది? అధికారులు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు?” అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ దుకాణం కారణంగా మహిళలు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు పెరిగి భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల మౌనం వెనుక అధికార పార్టీకి చెందిన కొందరు రాజకీయ నాయకుల ఒత్తిళ్లు ఉన్నాయన్న అనుమానాలను కూడా కాలనీవాసులు వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగానే ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడిన కాలనీవాసులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి అక్రమంగా నడుస్తున్న వైన్ షాప్‌ను మూసివేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**విశ్లేషణ**

నిర్మాణ అనుమతులు లేని షెడ్డులో వ్యాపారం కొనసాగుతుండగా, ఎక్సైజ్ శాఖ నుంచి లైసెన్స్ మంజూరు కావడం అనుమానాలకు తావిస్తోంది. సంబంధిత శాఖల మధ్య సమన్వయం లోపం లేదా అధికారుల నిర్లక్ష్యం కారణమా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజల భద్రత, చట్ట పరిరక్షణ దృష్ట్యా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

# మాజీ జడ్పీటిసి సతిమణినికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



## - సర్పంచ్ బాబురావు చిత్ర పటానికి నివాళులు

కారేపల్లి,మార్చి 23(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని భాగ్యనగర్ తండాకు చెందిన సింగరేణి మండల మాజీ జడ్పీటీసీ వాంకుడొత్ జగన్ నాయక్ సతీమణి కి ఇటీవల మోకాళ్ళ సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వెళ్లి వారిని పరామర్శించి,ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు పాత కమలపురం గ్రామ సర్పంచ్ తేజావత్ బాబురావు ఇటీవల గుండెపోటుతో మరణించడంతో సర్పంచ్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.తదుపరి ఆదేగ్రామానికి చెందిన కట్ల ఫకీరయ్య భార్య కట్ల భద్రమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీ సంఘం మండల మాజీ అధ్యక్షుడు ధరవత్ పాండ్య నాయక్,మాజీ మండల రైతుబంధు కన్వీనర్ గుగులోత్ శ్రీను,ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్,స్థానిక నాయకులు టీడీపీ పాత కమలాపురం గ్రామ పంచాయతీ అధ్యక్షులు కొత్త తిరుపతయ్య,కాటన్నీ రామారావు, తోటకూరి తిరుపతయ్య,తోటకూరి వెంకటేశ్వర్లు,కొడిమళ్ల వెంకన్న కొర్ర నాగేశ్వరరావు, తేజావత్ కిషన్,సపావట్ కోటి పాతకమలాపురం యూత్ అధ్యక్షుడు భూక్య నందు,భూక్య రవి, శ్రావణ్,రాజేష్,కోటి,దారావత్ వెంకట్,గిరిజన నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్,బాణోత్ రాజేష్ నాయక్,ఎన్టీఆర్ సేవా సమితి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొత్త వెంకట్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## మూగ జీవాల దాహార్తి కోసం నీటి తోట్లను ఏర్పాటు చేసిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు, మార్చి 23 (విజన్ ఆంధ్ర) వేసవికాలంలో అడవి జంతువుల దాహార్తిని తీర్చడం,వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అట్లూరు--సిద్దవటం ప్రధాన రహదారిలోని అటవీ ప్రాంతంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మూగజీవాల దాహాన్ని తీర్చేందుకు 25 కు పైగా నీటి తొట్లు ఏర్పాటు చేసి, ట్యాంకర్ ద్వారా నీటిని నింపించారు ఈ సందర్భంగా డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ,వేసవికాలంలో అడవుల్లో నీటి వనరులు లేక ఎండిపోవడంతో వన్యప్రాణులు దాహంతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.నీటి కోసం జనావాసాల్లోకి వచ్చే క్రమంలో కుక్కల బారిన పడటం, వాహనాల కింద పడటం వంటి ప్రమాదాల నుంచి జంతువులను కాపాడేందుకే ఈ ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. వేసవికాలంలో అడవి జంతువులను సంరక్షించడం కేవలం అటవీశాఖ బాధ్యత మాత్రమే కాకుండా మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య, అరవ శ్రీనివాసులురెడ్డి, ఓబులరెడ్డి రమణరెడ్డి, పెద్దిరెడ్డి చెన్న కృష్ణారెడ్డి, పాలకొండు రాజశేఖర్ రెడ్డి, గురుప్రసాద్ రెడ్డి,టీడీపీ మాజీ బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కొంకులరాంబాబు,చిన్నపురెడ్డి తదితర,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి సమాజానికి స్ఫూర్తి దొమ్మేటి వెంకటరెడ్డి



కడప,మార్చి 23 (విజన్ ఆంధ్ర) భారత స్వాతంత్ర్య సంగ్రామంలో జాతీయోద్ధరణకు తన వంతు ప్రయత్నంగా శెట్టి బలిజలతో ఒక సైన్యాన్ని తయారు చేసిన జాతీయ ఉద్యమ కారుడు.., నిరక్షరాస్యత, పేదరికంపై ప్రత్యేక దృష్టి సారించిన దొమ్మేటి వెంకటరెడ్డి నేటి యువతకు స్ఫూర్తి అని జిల్లా కో ఆపరేటివ్ అధికారి వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ లో. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో. స్వాతంత్ర్య సమరయోధులు, సామాజిక వేత్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కో ఆపరేటివ్ అధికారి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ1853 మార్చి 23న వ్యవసాయ కుటుంబంలో జన్మించిన దొమ్మేటి వెంకటరెడ్డి. అమలాపురంలో నాటి బ్రిటిష్ ప్రభుత్వం స్థాపించిన ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించారన్నారు18వ శతాబ్దం సగకాలం వరకు మన భారతదేశంలో నిండుగా పేదరికం, ఆకలి బాధలతో ప్రజలు నిత్యం తల్లడిల్లేవారని ముఖ్యముగా రోడ్లు లేవు, రవాణా, వైద్య సదుపాయం, నీటి వనరులు లేని రోజుల్లో వ్యవసాయం పూర్తిగా వర్షాధారంతో ఉన్న రోజులన్నారు.కోస్తా జిల్లాల్లో ఆనాడు శెట్టి బలిజలు 18 వ శతాబ్దంలో ఎన్నో ఇబ్బందులకు గురయ్యేవారు. ఆనాటి ప్రజాపాలకులైన రారాజులు,సామంత రాజులు, నవాబులు వంటివారు ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేసే వారన్నారు. ఆయన భారత స్వాతంత్ర్య సంగ్రామంలో జాతీయోద్ధరణకు తన వంతు ప్రయత్నంగా శెట్టి బలిజలతో ఒక సైన్యాన్ని తయారు చేశారన్నారు. నిరక్షరాస్యత, పేదరికంపై ప్రత్యేక దృష్టి సారించి. బర్మాలో "శెట్టిబలిజ సంక్షేమసంఘం"ను స్థాపించారన్నారు. 1920 సెప్టెంబరు 25న బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టు చేసిందని సమాజ మేల్కొలుపు కోసం ఆయన ఎన్నో పుస్తకాలు రాశారన్నారు. సామాజిక వేత్తగా అత్యంత సేవలు అందించిన ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉత్సవంగా నిర్వహించాలని నిర్ణయించడం గర్వించదగ్గ విషయం అన్నారు1928 మార్చి 26న శివసాయుజ్యం పొందారని.జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు.కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథులు.జ్యోతి ప్రజ్వలన చేసి దొమ్మేటి వెంకటరెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ,డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, ఎడి సర్వే ల్యాండ్స్ శాంత రాజ్, ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి ప్రసాద్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలపై త్రిముఖ నిఘా:

### రంగంలోకి డీఈఓ, తహసిల్దార్,ఎస్సై

పెన్ పహాడ్, మార్చి 23 ( విజన్ ఆంధ్ర) మండలంలో పదో తరగతి పరీక్షలు అత్యంత ఉత్కంఠగా, పకడ్బందీగా కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన ఆంగ్ల పరీక్ష సందర్భంగా మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రాలు అధికారుల మెరుపు తనిఖీలతో సందడిగా మారాయి. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే ఈ కీలక పరీక్షల్లో ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకూడదన్న పట్టుదలతో అధికార యంత్రాంగం నిశితంగా పర్యవేక్షించింది.

డీఈఓ అశోక్ ఆకస్మిక తనిఖీ:

సూర్యాపేట జిల్లా విద్యాధికారి అశోక్ స్వయంగా క్షేత్రస్థాయిలోకి దిగి, రెండు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా హాల్లో విద్యార్థులు రాస్తున్న తీరును, ఇన్విజిలేటర్ల పనితీరును దగ్గరుండి పరిశీలించారు. "పరీక్షల నిర్వహణలో రాజీ పడొద్దు.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు" అని సిబ్బందిని హెచ్చరిస్తూనే, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.

అప్రమత్తమైన పోలీస్, రెవెన్యూ యంత్రాంగం:

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతను, పారదర్శకతను నిర్ధారించేందుకు మండల తహసిల్దార్ ధారావత్ లాలు నాయక్, ఎస్సై కస్తాల గోపికృష్ణ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. కేంద్రం వెలుపల బి.ఎన్.ఎస్ సెక్షన్ 187 అమలును, పోలీస్ బందోబస్తును ఎస్సై సమీక్షించగా, లోపల పరీక్షా ప్రక్రియ సాఫీగా సాగేలా తహసిల్దార్ తగు సూచనలు చేశారు.

జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కీలక అధికారులు అందరూ ఏకకాలంలో పర్యవేక్షించడంతో, నేటి ఆంగ్ల పరీక్ష అత్యంత క్రమశిక్షణతో, ప్రశాంత వాతావరణంలో ముగిసింది. అధికారుల ఈ చొరవను విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు అభినందిస్తున్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపండి

## జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా

కడప,మార్చి 23 (విజన్ ఆంధ్ర) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు అధికారులు వారు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా పేర్కొన్నారు

సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ సమావేశపు మందిరం నందు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో అర్జీలు సమర్పించడం జరుగుతుందని వారికి నాణ్యమైన,సంతృప్తి స్థాయి లో పరిష్కారం చూపే విషయంలో అధికారులు శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ను ఇచ్చి నిర్వహిస్తోందని,ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగాపరిష్కరించాలన్నారు. ఎండార్స్ మెంట్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.జిల్లా అధికారులు వారికి అందిన అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించి సమీక్షా చేయాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు

1) పెద్దనపాడు, ఎర్రగుంట్ల మండలానికి చెందిన గంజికుంట వెంకటేష్ తమ భూమికి సంబంధించిన నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

2) ప్రొద్దుటూరు మండలానికి చెందిన కృష్ణమూర్తి తమ ఇంటి పక్కన ఉన్నవారు మురుగు నీరు పోకుండా అడ్డుకట్ట వేసిన సమస్యను పరిష్కరించాలని అర్జీ సమర్పించారు. 3) కడప జిల్లాకు చెందిన కె. అంజలి తమ కూతురికి గురుకుల పాఠశాలలో సీటు కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ,కో- ఆపరేటివ్ శాఖ అధికారి వెంకటసుబ్బయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా మాడిఫైడ్ సైలెన్సర్లకు చెక్

## మాడిఫైడ్ సైలెన్సర్లపై పోలీసుల ప్రత్యేక దాడులు ప్రజల ప్రశాంతతకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు - జిల్లా ఎస్పీ డా.జి.జానకీ షర్మిల, ఐపీఎస్



నిర్మల్ జిల్లా, మార్చి 23,(విజన్ ఆంధ్రా); జిల్లా ఎస్పీ డా.జి.జానకీ షర్మిల, ఐపీఎస్ ఆదేశానుసారం ఈ రోజు సాయంత్రం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎస్.హెచ్.ఓ లు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా మోటార్ సైకిళ్ల నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన మాడిఫైడ్ సైలెన్సర్లు పై దృష్టి సారించారు.

ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ అధిక శబ్ద కాలుష్యం కలిగిస్తున్న మోటార్ సైకిళ్లను గుర్తించి, ఆయా వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. మాడిఫైడ్ సైలెన్సర్లు ఉపయోగించడం వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని, ఇది చట్టపరంగా శిక్షార్హమని పోలీసులు హెచ్చరించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో తనిఖీలు చేపట్టి, స్టేషన్ వారీగా మోడిఫైడ్ సైలెన్సర్లు ఉన్న వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వాహనదారులపై కేసులు నమోదు చేసి, నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని, ప్రజల భద్రత మరియు ప్రశాంత వాతావరణం కోసం నిర్మల్ పోలీసులు ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో జిల్లాలోని అన్ని స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లు పాల్గొన్నారు.



# గ్రామ బాధ్యత అప్పగింత జాదవ్ రామారావు డావో తాసిల్దార్

నేరడిగొండ (విజన్ ఆంధ్ర) 23 : నేరడిగొండ మండలంలోని కుంటాల కే గ్రామంలో బంజారా సమాజంలో గ్రామా పెద్ద మనుషులను నియమిస్తారు నాయక్. కారోబారి. డావో. గెరియ్య.ఆ నాలుగురిలో పెద్ద మనుషుల ఒక్కరు చనిపోతే వారి వారసత్వానికి పెద్ద కుమారుడికి బాధ్యత అప్పగిస్తారు చుట్టుపక్కల నాయక్. కారోబారి. డావో. గెరియ్య. బంజారా సమాజ్ పెద్దమనుషులు వచ్చి పాకిడి కడ్తారు అదేవిధంగా కీ శే జాదవ్ నీమీయ్య కుంటాల గ్రామంలో డావో కొనసాగించారు వారు సర్గవాసులైన అయినారు వారి స్థానంలో పెద్ద కుమారుడు. జాదవ్ రామారావు మండల తాసిల్దారుగా కొనసాగిస్తున్నారు అదేవిధంగా గ్రామ బాధ్యత డావో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు. విక్రమ్ నాయక్. నిర్మల్ బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ రామ్.పవార్ బిక్కు నాయక్. ఆడే త్తుకారం నాయక్. రాథోడ్ చత్రు నాయక్. ఆడే మునేష్ నాయక్. రాథోడ్ శివలాల్ నాయక్. కృష్ణ నాయక్. రాథోడ్ యశ్వంత్ నాయక్. ఆడే గోవింద నాయక్. మానాజీ నాయక్. అదిలాబాద్ జిల్లా చుట్టుపక్కల గ్రామ నాయక్. కారోబారి. డావో. గెరియ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గోదావరి పుష్కరాలను విజయవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా, మార్చి 23,(విజన్ ఆంధ్రా); గోదావరి నది పుష్కరాలను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

సోమవారం రాత్రి దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంత రావు, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ లు తదితర అధికారులు గోదావరి నది పుష్కరాలు, ప్రత్యేకించి బాసరలో గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా వారు జిల్లాలో గోదావరి నది పుష్కరాలకు సంబంధించి ఏర్పాట్లు, బాసరలో చేపట్టిన పనులకు సంబంధించి వివరాలపై సమీక్షించారు.

కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వీసీలో భాగంగా మాట్లాడుతూ, రాబోయే గోదావరి నది పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఇదివరకే సంబంధిత అధికారులు అందరితో, పుష్కరాల ఏర్పాట్లపై పలుమార్లు సమావేశం నిర్వహించినట్లు వివరించారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం, పుష్కర ఘాట్ వద్దకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, దానికి తగ్గట్టుగానే ఏర్పాట్లను చేస్తామని చెప్పారు. పుష్కర ఘాట్ ల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఘాట్ ల నిర్మాణం, నీటి వసతి, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర వసతులు కల్పిస్తామని తెలిపారు. బాసర ఆలయానికి చేరుకునే విధంగా రోడ్లను తీర్చిదిద్దుతామని అన్నారు. అవసరమైన నిర్మాణాలు చేపట్టి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిన్నంబావిలో బీజేపీ నేతల అరెస్ట్

## - కాంగ్రెస్ సర్కార్ కుట్రలను భగ్నం చేస్తామన్న శ్రేణులు

చిన్నంబావి,మార్చి23 :(విజన్ఆంధ్ర) : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతి, కమీషన్ల పాలనను ఎండగడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అలాగే కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావుల పిలుపు మేరకు వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల బిజెపి నాయకులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో సోమవారం నాడు తెల్లవారుజాము నుంచే చిన్నంబావి మండల వ్యాప్తంగా బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ అరెస్టులపై బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం, తమ వైఫల్యాలను ప్రశ్నిస్తే అణిచివేత ధోరణి అవలంబిస్తోందని మండిపడ్డారు.అరెస్టు అయిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గరి.శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, ప్రధాన కార్యదర్శి సంపత్, గణేష్ రెడ్డి, మేకల చెన్నయ్య యాదవ్, సాయి ప్రణీత్ తదితరులు ఉన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని,ఎన్ని అరెస్టులు చేసినా ప్రజా గొంతుకను నొక్కలేరని ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు.



# ప్రజా రెవెన్యూ సమస్యలపై ప్రజా దర్బార్

బంగారుపాళ్యం మార్చ్ 23 విజన్ ఆంధ్ర ప్రతినిధి బంగారు పాల్యం మండల తాసిల్దార్ షబ్బీర్ భాష ప్రజా రెవెన్యూ సమస్యలపై ప్రజా దర్బార్ సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మండలం నుండి వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని ముఖ్యంగా మండలంలోని రాగమనపేట గ్రామం నుండి ఆది ఆంధ్ర ద్రావిడులు మాకు ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని అలాగే మండలంలోని ఆది ఆంధ్ర దళితులకు మూడు నెలలకు ఒకసారి వెల్ఫర్ కమిటీ వేసి మా సమస్యలపై చర్చించి వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ షబ్బీర్ భాషను కోరడమైనది అలాగే నల్లగాంపల్లి గ్రామానికి చెందిన ముస్లింలు దాదాపు నూరు కుటుంబాలు ఉన్నాయని మాకు ఇదివరకు ప్రార్థనా మందిరము మసీదుకు స్థలములేదని ఆ స్థలము మాకు మంజూరు చేయాలని ప్రతివారం జరిగే తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ డే అర్జీలు ఇవ్వడం జరిగింది ఆ అర్జీలను బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ



జనార్ధన్ అలాగే కే రమేష్ చంద్రయ్య నాయుడు పార్టీ నాయకులు నలగంపల్లి గ్రామంలో ముస్లింలకు రాత్రమందిరానికి స్థలం కేటాయించాలని బంగారుపాళ్యం మండల తాసిల్దారు వారిని షబ్బీర్ భాషా గారిని కోరడమైనది అలాగే అర్జీ రూపంలో ఇవ్వడం జరిగింది ఈ విషయం మండల తాసిల్దార్ వెంటనే

# సంగరాజు అశ్వినికి అపుస్మా ఆధ్వర్యంలో సన్మానం

తిరుపతి : ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ దక్షిణ భారత చీఫ్ కో.ఆర్డినేటర్ గా నియమితులైన మేక్ మైబేబి జీనియస్ స్కూల్ డైరెక్టర్ సంగరాజు అశ్విని ని అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ అసోసియేషన్ (అపుస్మా) నాయకులు సోమవారం తిరుపతి కపిలతీర్థం రోడ్డులోని మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ ప్రాంగణంలో అశ్వనిని దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలను అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ క్రమశిక్షణ బద్ధంగా ఉన్నత శిఖరాలను ఎదిగేందుకు నిరంతరం కృషి చేస్తున్న బహు భాషా సవ్యసాచి అశ్వినిని ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ కోఆర్డినేటర్ గా నియమించడం అభినందనీయం అని తెలిపారు. ఎంతో మందిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలోని ప్రతిభకు గుర్తింపు తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్య క్రమంలో అపూస్మ రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ ఎన్. విశ్వనాధ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డి.జి. రఘు నారాయణ రావు, తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ ఓ. వెంకట్ రమణ రెడ్డి, ఆర్. ఎస్. శ్రీధర్, ఎస్.ఎమ్. భాషా, డా.హర్షిణి, బి. ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై.. కదిలిన ఎర్ర సైన్యం

**ఇండ్లు, ఇండ్ల స్థలాలు, భూ సమస్యల పరిష్కారమే ముఖ్యం**
**రామోజీ ఫిలింసిటీలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి**
**కప్పపహాడ్ లో 98 ఎకరాల భూమిని పేదలకు పంచాలి**
**ఫార్మాసిటీ రైతులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి**
**సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ**
**ఇబ్రహీంపట్నం నుండి కలెక్టరేట్ వరకు సాగిన పాదయాత్ర**
**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేత**
**పాదయాత్రకు జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన అశేష జనవాహిని**



ఇబ్రహీంపట్నం, మార్చి 23 (విజన్ ఆంధ్ర ) : ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) సమరశంఖం పూరించింది. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, భూ సమస్యలు, ఉపాధి హామీ పథకం, రోడ్ల సమస్యలు, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం నుండి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రకు సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా హాజరై పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర జిల్లా కలెక్టరేట్ వరకు కొనసాగింది. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ.....రామోజీ ఫిలింసిటీలో 640 మంది పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో 98 ఎకరాల భినామి భూమిని 200 మంది సాగు చేసుకుంటున్నారని, వారి పేర్లను రెవెన్యూ రికార్డులలో ఎక్కించాలన్నారు. హఫీజ్ పూర్ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలన్నారు. ఉప్పరిగూడ సర్వే నెంబర్ 1103 నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో భూదాన్, సీలింగ్ భూములను పేదలకు పంచాలన్నారు. మహేశ్వరం మండలం రావిరాల ఫ్యాబ్ సిటీలో రైతులకు వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో 182 మందికి 162 ఎకరాల భూమిని అటవీ హక్కుల చట్టం ప్రకారం పాస్ భుక్కులు ఇవ్వాలన్నారు. శివన్నగూడెం ప్రాజెక్టు నుండి జిల్లాకు సాగునీటి అందించాలన్నారు. బాండెడ్, లేబర్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. మంచాల మండలం లింగంపల్లి గేటు వద్ద ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 96 మందికి లిస్టులో పేరు ఉన్న వారందరికీ ఇవ్వాలన్నారు. యాచారం మండలం సింగారం రెవెన్యూ పరిధిలోని 1400 ఎకరాల భూమిని పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. 800 మంది రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు హక్కులు కలిపించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు రైతుల పట్టా భూములు తీసుకోవద్దని హెచ్చరించారు. కోహెడలో భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు జిల్లా వ్యాప్తంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూపాల్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్, కందుకూరి జగన్,దుబ్బాక రాంచందర్, డి.జగదీష్, ఏ.నర్సింహ, భాస్కర్, చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, రావుల జంగయ్య, అలంపల్లి నర్సింహ, దయ్యాల కిషన్, శ్యామ్ సుందర్, బుగ్గరాములు, నర్సిరెడ్డి, పి.జగన్, ఐద్వా నాయకురాలు మస్కు అరుణ, సుమలత, నాయకులు నూతనగంటి పురుషోత్తం, ఎల్లేష్, ప్రకాష్ కారత్, శంకర్, మస్కు చరణ్, జంగయ్య, తరంగ్, తదితరులు పాల్గొన్నారు.

**కామ్రేడ్ భగత్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళి**

ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో భాగంగా భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన యొక్క చిత్రపటానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తి, త్యాగం, తెగువ ఎంతో గొప్పదని కొనియాడారు. భగత్ సింగ్ ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు భూపాల్, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, కందుకూరి జగన్, దుబ్బాక రాంచందర్, డి.జగదీష్,ఏ.నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయమంటే అక్రమ అరెస్టులు: బిజెపి

గద్వాల మార్చి 23 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ, ప్రజల బతుకులను ఆగం చేస్తూ, భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక, కమీషన్ల పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంను అడ్డుకోవాలని చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులను గద్వాల టౌన్ పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాంమని అన్నారు.ఈ యొక్క అరెస్టులకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు భయపడరని, రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వ మొండి వైఖరిని ప్రజల్లో ఎండగడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,కౌన్సిలర్ చంద్రశేఖర్, బిజెపి నాయకులు పాండు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలకు మొండి చేయి

### -ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి

గంభీరావుపేట మార్చి 23 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలోని సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించి, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రధానకార్యదర్శి గంద్యడపు రాజు, మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి తో కలిసి మాట్లడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మొన్న అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో బీసీ లకు ఎస్సీ ఎస్టీలకు మైనార్టీ లకు రైతులకు ఎక్కడ కూడా బడ్జెట్ కేటాయింపులో న్యాయం జరగలేదన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకివచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వనికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అని అన్నారు.

గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను మన ప్రియతమా నాయకులు కెసిఆర్ ప్రవేశపెడితే కేవలం 10 సంవత్సరాలలో 3 లక్షల కోట్లు అప్పు చేస్తే ఈప్రభుత్వం వచ్చి కేవలం 2.6 సంవత్సరాల కాలంలో దాదాపుగా 4 లక్షల కోట్లు అప్పు చేయడం సిగ్గు చేటు అని



అన్నారు. ఈకార్యక్రంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చేరాలా వెంకటస్వామి గౌడ్,మాజీ సర్పంచ్ శివయ్య వార్డ్ సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు చిలుక ప్రశాంత్ పిట్ల శ్రీమతి ఎగదండీ స్వామి గ్యార దేవరాజు ఎగదండీఅర్జున్ మైనార్టీ మండల అధ్యక్షులు ఎంఏ వహీద్ సీనియర్ నాయకులు పాపగారి శ్రీనివాస్ గౌడ్ నాగరపు దేవేందర్,కలకుంట్ల బలకిషన్ రావు, పిట్ల బాబు,నా.అనందం, దండవేనా మీనయ్య, ఇరబోయిన శ్రీనివాస్, బర్కుటం తిరుపతి,కొత్తపల్లి శ్రీనివాస్, బోనాగారి రాజనర్సు, కుశిగుంపుల కిషన్, యూవనాయకులు ఇరబోయిన సంజీవు, ఎగదండీ రవి, ఇరిగి సందీప్, దోసల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన సింగరేణి సర్పంచ్ టోనీ

కారేపల్లి,మార్చ్ 23 (విజన్ ఆంధ్ర) కారేపల్లి మండల కేంద్రంలోనీ స్థానిక కరెంట్ డీబి సెంటర్ లో గల చింతల రాము - రమ ల కుమార్తెల వోణి ల ఫంక్షన్ కి సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.వీరితోపాటు పెద్దమ్మ సత్యం,గ్రామ సెక్రటరీ నెహ్రూ,గ్రామ పెద్దలు తురక రాంబాబు,తురక నారాయణ,తాజుద్దీన్,పెద్దమ్మ మల్లేష్,గంగరబోయిన మురళి,మురళి సిద్దు,బోల్ల లచయ్య,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అభయ హస్తం మేనిపెస్టో పేరుతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను మోసం చేశారు

నందిగామ:మార్చ్ 23(విజన్ ఆంధ్ర న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం మేనిపెస్టో పేరుతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను మోసం చేశారని,2023 అసెంబ్లీ ఎన్నికలలో అభయ హస్తం పేరుతో మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపరిచిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవ వేతనం,పెన్షన్ల పంచాయతీ వ్యవస్థ గురించి శాసనమండలిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన గళాన్ని వినిపించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనమండలిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు నెలకు 1500 గౌరవ వేతనం,సర్పంచులకు,ఎంపిటిసిలకు 6500 నుండి మరియు జడ్పిటిసిలకు ఎంపిపిలకు 13000 నుండి గౌరవ వేతనం పెంచుతామని,అంతేకాకుండా మాజీ సర్పంచులకు,ఎంపిటిసిలకు జడ్పిటిసిలకు పెన్షన్ కూడా అందిస్తామని అభయ హస్తం మేనిఫెస్టోలో 2023లో కాంగ్రెస్ పార్టీ పొందుపరిచి అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలను తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వానికి శాసనసభలో గుర్తు చేశారు ఉమ్మడి పాలమూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అలాగే గ్రామ పంచాయతీ కరోబార్లను జూనియర్ సెక్రెటరీలుగా గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలని,పంచాయతీ సిబ్బందికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే వేతనం చెల్లించాలని తెలిపారు.



ఈ సందర్భంగా మేనిఫెస్టోలో 25వ పేజీలో పొందుపరిచిన హామీలను తప్పకుండా నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని దానికి అనుగుణంగానే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఇచ్చిన హామీలను ఎప్పటిలోగా అమలు చేస్తారో తెలియజేయాలని స్థానిక ప్రజాప్రతిన తరపున ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శాసన మండలిలో మండలిలో సంబంధిత మంత్రిని కోరారు.అదేవిధంగా స్థానిక ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు....?ఈ ఎన్నికలు ఉంటాయా...? ఉండవా..? అంటూ ప్రశ్నించారు.

## పేదల సొంతింటి కల సాకారం: ఒగ్గు జనయ్య ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనుల ప్రారంభం

పెన్ పహాడ్ , మార్చి 23( విజన్ ఆంధ్ర) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని లబ్ధిదారుడు ఒగ్గు జనయ్య నూతనంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఒగ్గు రవి మాట్లాడుతూ.. "అర్హులైన ప్రతి పేదవాడికి సొంత గూడు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని, నాణ్యతతో కూడిన ఇళ్లను నిర్మించుకోవాలి. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం అందేలా చూస్తాం," అని పేర్కొన్నారు. లబ్ధిదారుడు జనయ్య ఇంటి నిర్మాణ పనులు వేగంగా పూర్తి కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు సైదులు, మండల కాంగ్రెస్ నాయకులు షేక్ సైదులు, కత్తి ఉపేందర్, ఒగ్గు లింగయ్య, మేకల సైదులు,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడుకోవాలి:సర్పంచ్ నరేష్

అనంతగిరి, మార్చి 21(విజన్ ఆంధ్ర ): గ్రామ ప్రజలకు నీటి సరఫరా లో ఎలాంటి అంతిరాయం కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు మండల పరిధిలోని పాలవరం గ్రామం సర్పంచ్ మట్టపల్లి నరేష్ తెలిపారు. శనివారం గ్రామంలో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా గ్రామంలోని ప్రధాన పైపు లైన్లకు మరమ్మతులు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజలకు నీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం కలగకుండా వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులకు వేసవి కాలంలో నీటి కొరత అధికంగా ఉంటుందని దాన్ని దృష్టిలో పెట్టుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన సూచించారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడే ఏ కార్యక్రమమైన ప్రభుత్వం చొరవతో పూర్తి చేస్తానని ఆయన తెలిపారు. ఈ నెలలో జరిగిన గ్రామసభలో భాగంగా తలెత్తినటువంటి ప్రధాన సమస్యలను గుర్తుంచుకొని వాటిని త్వరలోనే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. తన మీద నమ్మకంతో సర్పంచ్ బాధ్యతను అప్పజెప్పిన గ్రామస్తులకు గ్రామ అభివృద్ధి చేసి వారికి చూపిస్తానని హామీ ఇచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కూన శ్రీశైలం గౌడ్ చొరవ

**- కుత్బుల్లాపూర్‌లో కాలినీలు, బస్తీల సమస్యలపై వినతులు స్వీకరణ**

**- అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు**



గాజులరామారం, మార్చి 23 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ చొరవ చూపుతున్నారు. షాపూర్ నగర్‌లోని ఆయన నివాసంలో పలువురు కాలినీలు, బస్తీలకు చెందిన ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కాలినీలలో నెలకొన్న మౌలిక సమస్యలు---అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా వంటి అంశాలను పరిష్కరించాలని కోరారు. సమస్యలను శ్రద్ధగా వినిపించిన కూన శ్రీశైలం గౌడ్, సంబంధిత ప్రభుత్వ అధికారులతో వెంటనే మాట్లాడి కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పిస్తానని ఆయన కాలినీవాసులు, బస్తీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వివిధ బస్తీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ..

సూర్యాపేట మార్చి 23:(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో సూర్యాపేట పట్టణంలో లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం డి షఫీ ఉల్లా, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి కలిసి చెక్కును లబ్ధిదారునికి అందించారు. అన్నాదురై నగర్‌కు చెందిన శ్రీనివాస్ మర్రికి ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఇలాంటి సహాయ కార్యక్రమాలు కొనసాగుతాయని వారు పేర్కొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరు మృతి...

ముత్తారం,మార్చి 23(విజన్ ఆంధ్ర) : ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన పర్శ గట్టు (28) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గట్టు గత 20 రోజుల క్రితం బైక్ అదుపు తప్పి కింద పడడం తో తీవ్ర గాయాలు అయ్యాయి. గత పది రోజులు గా కరీంనగర్ లోని చల్మెడ ఆసుపత్రిలో చికిత్స పొంది మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య సంధ్య, కుమార్తె కుమారుడు ఉన్నారు.

## అవసర సమయంలో రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

చేవెళ్ల,మార్చి 23 (విజన్ ఆంధ్ర): అవసర సమయంలో రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సామాజిక సేవకుడు, చేవెళ్ల స్థానిక యువకుడు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం 'చేవెళ్ల న్యూస్ గ్రూప్' వాట్సాప్ వేదికగా పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగికి అత్యవసరంగా రక్తం అవసరమని సమాచారం తెలుసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే జగన్నాథ్ రెడ్డి స్పందించి ఆసుపత్రికి చేరుకున్నారు. వైద్యుల పర్యవేక్షణలో రక్తదానం చేశారు. ఆయన సేవాస్ఫూర్తిని స్థానికులు అభినందించారు. ఇలాంటి సందర్భాల్లో యువత ముందుకు రావాలని పలువురు కోరారు. అవసర సమయంలో చేసిన ఈ సహాయం పలువురికి ప్రేరణగా నిలిచింది.

# సాలరీ ఒకరికి -శ్రమ ఒకరిది

**- పంచాయతీ సిబ్బంది పనిలో తారు మారు.**

**- ఓ మహిళ స్థానంలో మరో మహిళ ఉద్యోగం.**

**- వచ్చిన శాలరీలో కొంత ఆమెకి మొత్తం ఈమెకి.**

**- ఎనిమిది సంవత్సరాలుగా ఇదే తంతు.**

**- పట్టించుకోని అధికారులు.**



అనంతగిరి, మార్చి 23 (విజన్ ఆంధ్ర): గ్రామపంచాయతీ సిబ్బంది నియామకం జరిగిన నాటి నుండి వారే గ్రామ పరిశుభ్రతకు బాధ్యులుగా ప్రత్యక్షంగా విధులు నిర్వర్తిస్తారు. ఈ నేపథ్యంలో అనంతగిరి మండలం ఓ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది లో ఓ మహిళ స్థానంలో మరొక మహిళ విధులు నిర్వహించే ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళితే మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామ పంచాయతీ సిబ్బంది గా ఐదుగురు వ్యక్తులు విధిని నిర్వహిస్తున్నారు. వీరు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్నారు.వారిలో ఓ మహిళ అయిన బియ్యాల పద్మ అనే వ్యక్తి మాత్రం ఉద్యోగంలో చేరిన నాటి నుండి విధులకు హాజరుకాకుండా ఆమె స్థానంలో మరొక మహిళను తనకు బదులుగా విధులకు హాజరపరిచి తనకు వచ్చిన జీవితంలో సదరు మహిళ కు కొంత మొత్తాన్ని ముట్ట చెబుతున్నట్టు వ్యక్తం అయింది. ఎనిమిది సంవత్సరాలుగా ఇదే తంతుగా ఒకరి స్థానంలో మరొకరు ఉద్యోగం నిర్వహిస్తున్న కూడా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. ఆరోగ్య పరిస్థితుల రీత్యా ఒకరి స్థానంలో మరొకరు కొద్ది రోజుల వరకు ఉద్యోగం నిర్వహించడం సర్వసాధారణమే. ఈ మేరకు ఏళ్ల తరబడి ఉద్యోగం ఒకరిది శ్రమ ఒకరిదిలాంటి పరిస్థితి ఉన్నా కూడా గ్రామ పంచాయతీ కార్యదర్శి,అధికారులు ఈ విషయంపై దృష్టి సాధించకపోవడం విడ్డూరం. ఎనిమిది సంవత్సరాలుగా ఓ మహిళ పద్మ స్థానంలో నిర్వహిస్తున్న విధులకు గాను మొదట్లో సదరు మహిళకు నెలకు 2000 చొప్పున ముట్ట చెప్పేదని సమాచారం.ప్రస్తుతం ఆ మహిళకు 5000 రూపాయలు ఇస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.ఒకరికి బదులు మరొక మహిళ ఎనిమిది సంవత్సరాలుగా తానే విధులను నిర్విరామంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో తనను పర్మినెంట్ సిబ్బంది గా అధికారులు గుర్తించక పోవడం విశేషం. ఉద్యోగం పొందిన పద్మ అనే మహిళ తాను ఉన్నత కులాని చెందిన వ్యక్తిగా మురికి వాడలు శుభ్రం చేయడానికి నామోషీ గా భావించి తనకు బదులుగా మరొక మహిళ ను విధులకు హాజరు పరిచినట్లు ఆ గ్రామంలో వినికిడి. నిర్లక్ష్యంగా ప్రభుత్వాన్ని మోసగించే విధంగా వ్యవహరించిన పద్మ అనే మహిళను విధుల నుండి తొలగించి వేరొకరిని గ్రామపంచాయతీ సిబ్బందిగా పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పజెప్పాలని కొందరు వాపోతున్నారు. ఇన్ని ఏండ్లుగా ఈ విషయంపై గ్రామంలో విధులు నిర్వహించిన కార్యదర్శి గ్రామ సర్పంచ్ పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పద్మా అనే వ్యక్తి మాత్రం వేరొక వ్యాపారం చేస్తూ రెండు వైపులా పదునున్న కత్తి మాదిరిగా వ్యవహరిస్తుంది. గ్రామపంచాయతీ సిబ్బంది నెల జీతం ఇచ్చే సమయంలో మాత్రమే అందుబాటులో ఉంటూ మిగతా సమయంలో తన సొంత వ్యాపారం పై ఆసక్తి చూపుతుంది. ఇదేంటని ప్రశ్నించిన వారితో తనకు గత డిపిఓగా వ్యవహరించిన అధికారి అనుమతి పొందానని అందుకే తనకు బదులుగా వేరొక మహిళను విడుదలకు హాజరు పరుస్తున్నట్లు పద్మ చెబుతున్నట్టు సమాచారం. ఈ విషయంపై ఎంపీడీవో స్థానిక అధికారులు, నాయకులు నోరు మెదపకపోవడం ప్రశ్నార్థకం. ఈ వ్యవహారంపై స్థానిక ఎంపీడీవోను వివరణ కోరగా ఆయన స్పందిస్తూ ఈ విషయం తన దృష్టికి రాలేదని పూర్తి వివరాలు తెలుసుకుంటాం అన్నారు.






ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

మంగళవారం, మార్చి 24 - 2026




రైతు భరోసా ..

# ఏందీ గోస ..?

- తొలిరోజు జమ ప్రక్రియలో గందరగోళం

- ఒక రైతుకు ఎన్ని ఎకరాలున్న ఒక ఎకరా సొమ్మే రూ.6 వేలు జమ

-మిగతా భూమికి

- సాయం సంగతేంటని రైతుల ప్రశ్న

విడతల వారిగా ఇస్తారా..? లేక ఇ సొమ్ముతోనే సరిపెట్టుకోవాలా..

- సర్కారు స్పష్టత ఇవ్వాలని డిమాండ్లు

- ప్రభుత్వం పై దుమ్మెత్తిపోస్తున్న ప్రతిపక్షాలు



2లో

నూతన కలెక్టర్ భవనాన్ని ..

## అందుబాటులోకి తేవాలి

-కలెక్టర్ సత్యశారద

- మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలి



3లో

ఖిలా వరంగల్‌లో ..

## ఈదుల్ ఫితర్ రంజాన్..

- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

మంత్రిని ఘనంగా సన్మానించిన ముస్లింలు



3లో

# రైతు భరోసా..ఏంది గోస?

**తొలిరోజు జమ ప్రక్రియలో గందరగోళం**

**" ఒక రైతుకు ఎన్ని ఎకరాలున్నా.. ఒక ఎకరా సొమ్ము రూ.6 వేలే జమ**

**మిగతా భూమికి సాయం సంగతేంటని రైతుల ప్రశ్నలు**

**విడతల వారీగా ఇస్తారా? లేక ఈ సొమ్ముతోనే సరిపెట్టుకోవాలా? అనే సందిగ్ధం**

**సర్కార్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్లు**

**ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్న ప్రతిపక్షాలు**




**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 23(విజన్ ఆంధ్ర) :** తెలంగాణలో రైతు భరోసా నిధుల విడుదల ఒకవైపు రైతుల్లో కొత్త ఆశలు నింపుతుంటే, మరోవైపు సొమ్ము జను ప్రక్రియలోని గందరగోళం అన్నదాతల్లో కొత్త చర్చకు దారితీస్తోంది. యాసంగి సీజన్కు సంబంధించి ఎకరానికి రూ.6 వేల చొప్పున ప్రభుత్వం నిధులు జమ చేయడం ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం దాదాపు 68 లక్షల మంది రైతులకు సంబంధించి రూ.3.446 కోట్లు తొలి విడతగా విడుదల చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఉదయం నుంచే రైతుల మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు వస్తుండటంతో గ్రామాల్లో సందడి నెలకొంది. అయితే ఈ పంపిణీలో ఒక వింత పరిస్థితి ఎదురవుతోంది. రైతుకు ఎన్ని ఎకరాల భూమి ఉన్నప్ప టికీ, ప్రస్తుతానికి కేవలం ఒక ఎకరానికి సరిపడా సొమ్ము మాత్రమే ఖాతాల్లో జమ అవుతుండటం గమనార్హం.

నిధులు విడుదలైన ఆనందం ఒకవైపు ఉన్నా, పంపిణీ ప్రక్రియలో చోటుచేసుకున్న ఈ పరిణామం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఒక రైతుకు ఎన్ని ఎకరాల భూమి ఉన్నప్పటికీ ప్రస్తుతానికి కేవలం ఒక ఎక రానికి సంబంధించిన రూ. 6 వేల మాత్రమే జమ అవుతున్నాయి. ఒకటి కంటే ఎక్కువ ఎకరాలు ఉన్న వారు తమ మిగిలిన భూమికి నిధులు ఎప్పుడు వస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. కేవలం ఒక ఎకరానికే నిధులను పరిమితం చేస్తారా లేక విడతల వారీగా మిగతా మొత్తాన్ని అందిస్తారా అనే గందరగోళం రైతాంగంలో నెలకొంది. ఈ విధానంపై ఎకరం లోపు భూమి ఉన్న వారు సంతృప్తి వ్యక్తం చేస్తున్నా, ఎక్కువ భూమి ఉన్న వారు ప్రభుత్వ వైఖరిపై పెదవి విరుస్తున్నారు. భవిష్యత్తులో మిగిలిన భూమికి భరోసా అందుతుందా లేక ఈ రూ.6 వేలతోనే సరిపెట్టుకోవాలా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

## -స్పష్టత కోసం ఎదురుచూపులు

ప్రస్తుతానికి సామాజిక మాధ్యమాల్లో రైతులు తమ ఖాతాల్లో పడిన సొమ్ముకు సంబంధించిన స్క్రీన్ షాట్లు షేర్ చేస్తూ ఆనందం పంచుకుంటున్నా, ఆ లోపునే ఒక పెద్ద ప్రశ్న వారిని వెంటాడుతోంది. ప్రభుత్వం తదుపరి విడత నిధులను ఎప్పుడు విడుదల చేస్తుందనే విషయంలో అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. అప్పుడే రైతుల్లో ఉన్న గందరగోళం తొలగిపోయే అవకాశం ఉంది. వ్యవసాయ పనులు ఊపందుకుంటున్న తరుణంలో ప్రభుత్వం సత్వరమే స్పందించి మిగిలిన నిధులను కూడా జమ చేయాలని అన్నదాతలు కోరుతున్నారు. ఈ నిధుల పంపిణీ ప్రక్రియ రాబోయే రోజుల్లో ఏ మలుపు తిరుగు తుందో వేచి చూడాలి.

## -ప్రతిపక్షాల విమర్శలు

రైతు భరోసా అమలు తీరుపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపిస్తున్నాయి. ఎకరానికి రూ.15 వేల చొప్పున ఇస్తామని చెప్పి, ఇప్పుడు కోతలు పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నాయి. ఒక ఎకరానికే పరిమితం చేయడం రైతుల్ని వంచించడమేనని విమర్శిస్తున్నాయి. కేవలం గణాంకాల కోసం ఎక్కువ మందికి నిధులు వేసినట్లు చూపించుకోవడానికే ప్రభుత్వం ఈ ఎత్తుగడ వేసిందని ప్రతిపక్ష నేతలు దుమ్మెత్తిపోస్తున్నారు. రైతుల ఖాతాల్లో పూర్తి నిధులు జమ అయ్యే వరకు పోరాటం చేస్తామని హెచ్చరిస్తుండటంతో.. ఈ అంశం రాజకీయంగా కూడా వేడి పుట్టిస్తోంది.

### -విడతల వారీ పంపిణీ వ్యూహమా?

ప్రభుత్వం ఎకరం భూమికి మాత్రమే నిధులు జమ చేయడానికి ప్రధాన కారణం రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.సుమారు తొమ్మిది వేల కోట్ల రూపాయల నిధులు అవసరమైన చోట, తొలి విడతలో కేవలం ఒక ఎకరాన్ని ప్రామాణికంగా తీసు కుని నిధులు సర్దుబాటు చేసినట్లు కనిపి స్తోంది. దీనివల్ల ఎక్కువ మంది రైతులకు నగదు చేరినట్లు ఉంటుందని ప్రభుత్వం భావించినా, పెద్ద మొత్తంలో భూమి ఉన్న రైతులకు ఇది నిరాశే మిగిలిస్తోంది. సాగు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న సమయంలో పూర్తి స్థాయిలో విధులు అందకపోవడం వల్ల రైతులు ప్రైవేటు అప్పుల వైపు మళ్లే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ స్పష్టత లేకపోవడం వల్ల క్షేత్రస్థాయిలో అయోమయం పెరిగిపోతోంది.

# పరపతి సంఘాలు.. సాధారణ సభ్యునికి వరం

## మృతి చెందిన సభ్యునికి దహన సంస్కారాలకు రూ. 60,000 తీర్మానం



**వరంగల్,మార్చి 23(విజన్ ఆంధ్ర) :**పరపతి సంఘాలు.. సాధారణ సభ్యునికి వరం లాంటిదని వినాయక పరపతి సంఘం నిర్వాహకులు పేర్కొన్నారు. రంగశాయిపేట ఆదర్శ కాలనీలో గల వినాయక పరపతి సంఘం 14వ సర్వసభ్య సమావేశం, 28వ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుడిగా బత్తిని వీరభద్రయ్య అధ్యక్షతనలో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం స్థాపించి 28ఏళ్లు పూర్తయిందని ఇప్పటికీ సంఘం నుంచి రెండు విడతలు బంగారం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. 105సభ్యులతో మొదలై నేటి వరకు 701సభ్యులతో నిర్వహించ బడుతుందని వివరించారు. ప్రధాన కార్యదర్శి కేడల మల్లేశం మాట్లాడుతూ ఇప్పటి వరకు సంఘం నుంచి గౌరవ సభ్యులకు లాభాలతో కూడిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 0.50 వడ్డీతో ఒక్కొక్క సభ్యునికి అవసర నిమిత్తం 2.5లక్షల అప్పు ఇవ్వడం జరుగుతోందన్నారు. సంఘం లో సభ్యుడై ఉండి ఎలా మృతి చెందిన వారి దహన సంస్కారాలకు కోసం కుటుంబానికి రూ.50వేల నుంచి రూ. 60 వేలకు ఈ మహాసభలో పెంచడం జరిగిందని తెలిపారు. కోశాధికారి కోల రాము నివేదికలో గత రెండు ఏళ్లలో జరిగిన లాభ నష్టాల నివేదికను సభ్యులకు చదివి వినిపించారు. సభ్యుల చేత బ్యాలెన్స్ షీట్ను గౌరవ సభ్యులు ఆమోదించారు. అనంతరం 2026- 2028 సంవత్సరానికి గాను గతంలో ఉన్నటువంటి కమిటీని గౌరవ సభ్యులు తీర్మానం చేసి కమిటీని ఏక గ్రీవంగా ఆమోదించారు. అనంతరం అన్నపూర్ణ పరపతి సంఘం అధ్యక్షులు బిట్ల సుధాకర్చే నూతన కమిటీని వేదిక మీదికి ఆహ్వానించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వినాయక పరపతి సంఘం గౌరవ అధ్యక్షులు వడ్లకొండ మల్లికార్జున్, జనతా పరపతి సంఘం శాశ్వత సభ్యులు ప్రముఖ న్యాయవాది చీకటి సమ్మయ్య హాజరయ్యారు. అనంతరం గౌరవ సభ్యులకు మజ్జిగ, స్వీట్లను పంపిణీ చేశారు. కోల రాము వందన సమర్పణతో మహాసభ ముగిసింది.

# నూతన కలెక్టరేట్ భవనాన్ని అందుబాటులోకి తీసుకొని రావాలి

**కలెక్టర్ సత్య శారద**
**మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలి**





**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 23(విజన్ ఆంధ్ర):** నూతన సమీకృత భవన సముదాయాన్ని త్వరగా అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం వరంగల్‌లోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్లో నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని కలెక్టర్ సందర్శించారు. నిర్మాణం పూర్తికి చేరుకున్న కార్యాలయ సముదాయాల్లో మూడు అంతస్తుల భవనాలను పరిశీలించి, పనులు పూర్తయిన నేపథ్యంలో వివిధ శాఖలకు గదుల కేటాయింపునకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిపాలన సౌలభ్యం కోసం అన్ని శాఖలు ఒకేచోట సమన్వయంతో పనిచేసే విధంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యుత్తు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేసి కార్యాలయాలను వినియోగానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, రోడ్లు ఢ భవనాల శాఖ జిల్లా అధికారి రాజేందర్, ఆర్డీవోలు సుమ, ఉమారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, నిర్మాణ సంస్థ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్ ఈద్గాలో ఘనంగా ఈదుల్ ఫితర్ రంజాన్





**వరంగల్‌టౌన్ మార్చి 22 (విజన్ ఆంధ్ర) :** ఖిలా వరంగల్ ఈద్గాలో పవిత్ర ఈదుల్ ఫితర్ నమాజ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. నమాజ్ అనంతరం కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ మాక్దూమ్ అహ్మద్, మహమ్మద్ షకీల్ అహ్మద్,మొహమ్మద్ ముస్తాక్ అహ్మద్,మొహమ్మద్ యాకుబ్, మహమ్మద్ నిసార్ అహ్మద్,తదితరులు కలిసి మంత్రి కొండా సురేఖకు శాలువాతో ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖిలా వరంగల్ ఈద్గా అభివృద్ధికి ప్రభుత్వం తరపున కోటి రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.మైనార్టీ సోదరులతో కలిసి ఈద్ పండుగలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.గంగా--జమున నదులు కలిసి ప్రవహించినట్లే భారతదేశ సంస్కృతిలో అన్ని కులాలు,మతాలు ఐక్యంగా,సఖ్యతతో జీవించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. దేశంలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి,వక్ఫ్ ఇన్స్పెక్టర్ మొహమ్మద్ రియాజుద్దీన్,ఎమ్మార్వో మహమ్మద్ ఇక్బాల్,ముస్లిం మత పెద్దలు,ముస్లిలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్‌లో
## కక్షిదారులు..రాజీతో సమస్యను పరిష్కరించుకోండి

### పర్వతగిరి ఎస్ఐ. బి. ప్రవీణ్



**పర్వతగిరి, మార్చి 23 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మార్చి 28వ తేది జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పర్వతగిరి ఎస్ఐ. బి.ప్రవీణ్ ప్రకటన లో తెలిపారు. మార్చి 28, శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పద్ద దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పర్వతగిరి పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని ఎస్ఐ. బి.ప్రవీణ్ తెలిపారు.

## రాజీతో సమస్యను పరిష్కరించుకోండి

### -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి23(విజన్ ఆంధ్ర):** ఈ నెల 28వ తేది జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. సీపీ ఓ ప్రకటన చేస్తూ ఈ నెల 28, శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పద్ద దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్ జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపినవర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట, మార్చి 23 ( విజన్ ఆంధ్ర ):** హైదరాబాద్, చెంగిచర్లలోని తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ స్వగృహం నందు నగారా గారి ప్రీతం జన్మదిన వేడుకలకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య హాజరై మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కలం బహూకరించారు.

## ఇంటర్నేషనల్ పారా ఒలంపిక్ విజేత జీవంజి దీప్తికి గ్రూపు-2 ఉద్యోగం అసెంబ్లీలో ఆమోదం



**పర్వతగిరి, మార్చి 23 ( విజన్ ఆంధ్ర ):**వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన ఇంటర్నేషనల్ పారా ఒలంపిక్ విజేత జీవాంజి దీప్తి కీ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2 ఉద్యోగం ఎట్టకేలకు అసెంబ్లీలో ఆమోదం తెలపడంతో పర్వతగిరి మండల వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో గ్రూప్ 2 ఉద్యోగం ఆమోదం తెలపడంతో ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అభ్యంతరాలు ఉంటే తెలుపమని అసెంబ్లీలో అడగడంతో ఎలాంటి అభ్యంతరాలు లేవని జీవంజి దీప్తి నిరుపేద,దినసరి కూలీ పనులు చేసే కుటుంబం నుండి వచ్చిందని పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రానికి దేశానికి గర్వకారణమని బిల్లును అసెంబ్లీ లో పెట్టడం హర్షనియమని,2024 లో పారా ఒలంపిక్ క్రీడలలో 400 మీటర్ల టి 20 విభాగంలో 55.06 సెకన్లలో పారా ఒలంపిక్ లో మొదటిసారి దేశానికి కాంస్య పతకం సాధించిందని ఆమె జీవితమే మనకు ఆదర్శం అని, “కృషి తో నాస్తి దుర్భిక్షం” అనే వేధ సూక్తికి దీప్తి జీవాంజీ నిదర్శనం అని సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు.తదుపరి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బిల్లుకు ఆమోదం తెలపడంతో అసెంబ్లీ స్పికర్ గడ్డం ప్రసాద్ బిల్లును పాస్ చేశారు.ఈ సందర్భంగా దీప్తీ తల్లిదండ్రులు జీవంజీ ధనమ్మ యాదగిరి స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సియం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మర్యాద పురుషోత్తముడిగా శ్రీరాముడి అలంకరణ

**వరంగల్ మార్చి23(విజన్ ఆంధ్ర):** చారిత్రక రుద్రేశ్వరాలయంలో సీతారామచంద్రస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు 5వ రోజు సోమవారం అంగరంగ వైభవంగా భక్తుల కోలాహలం మధ్య నిర్వహించారు.



భక్తులందరూ శ్రీరామ జయ రామ అంటూ జయ జయ ధ్వనులతో ఆలయం మారుమోగుతుండగా స్వామివార్లకు పూజాధి కార్యక్రమాలు నిర్వర్తించి మర్యాద పురుషోత్తముడిగా అలంకరించి చిత్రాన్న నైవేద్యం నిరాజన మంత్రపుష్పం సమర్పించారు.ఆలయ కార్యనిర్వా హణా ధికారి డి.అనిల్‌కుమార్ పర్యవేక్షణలో వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేందర్ శర్మ, చెరుకుపల్లి శ్రీవాత్సవచార్యులు, మణికంఠశర్మ అవధాని, ప్రణవ్, సందీప్‌శర్మ నిర్వహించారు

## ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడుగు బలహిన వర్గాల బడ్జెట్

### ప్రతి కుటుంబానికి 5 లక్షలు బీమా

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్



**పర్వతగిరి మార్చి 23 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండలం ఏ.బి.తండ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేద వర్గాలకు, రైతులకు అనేక రకాల సంక్షేమ పథకాలకు సంబంధించిన బడ్జెట్ ప్రవేశ పెడితే ప్రతిపక్ష బి.ఆర్.ఎస్, బి.జె.పి పార్టీలు జీర్ణించుకోలేక విమర్శలు చేయడం సరికాదని శ్రీనివాస్ నాయక్ అన్నారు.

గత ప్రభుత్వంలో రైతులను, ఎస్టీ, బీసీ,ఎస్సి లను గాని బడ్జెట్లో ఏ మాత్రం పేద వర్గాల పట్టించుకోలేదని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శాసనసభ్యులు వర్ధన్నపేట కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు సంక్షేమ కోసం బడ్జెట్ రుపోంధిచారు. ప్రజా ప్రభుత్వం ప్రజా ప్రణాళిక తో పనిచేస్తుందని, ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలు, కార్మిక, కర్షకులకు దోహదపడే విధంగా ఈ బడ్జెట్ ఉందని తెలిపారు.

ప్రతి కుటుంబానికి 5 లక్షలు భీమ పథకాన్నీ ఇ బాడ్జెట్ ప్రవేశ పెట్టరాని అన్నారు.

గత ప్రభుత్వం కేవలం కమీషన్ల కోసమే బడ్జెట్ ప్రవేశ పెట్టింధే తప్ప బడుగు బాలహిన వర్గలకోసం ఎప్పుడు బడ్జెట్ ప్రవేశాపెట్టలేధని అన్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల కోసం, మహిళల కోసం, అణగారిన వర్గాల కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిషన్ నాయక్, సీనియర్ నాయకులు బూత్ కన్వీనర్ మాలోత్ శ్రీనివాస్ నాయక్, మండల బీసీ సెల్ నాయకులు ఆత్తి కుమారస్వామి, రైతు నాయకులు భటియ నాయక్, బాదావత్ రాము, భుక్య శ్రీనివాస్, మోహన్ నాయక్, తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 2026 - 2027 బడ్జెట్ మోసంతో కూడిన అంకెల బడ్జెట్

### “అభయహస్తం కాదు - బస్మాసుర హస్తం”

### కామారెడ్డి బీసీ డిక్లరేషన్ బీసీ లను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### మహిళలకు ఫ్రీ బస్సు పెట్టి మగవారికి డబల్ చేసి దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్

### మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి

### మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్



**పర్వతగిరి /రాయపర్తి, మార్చి 23 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం మండల పార్టీ నాయకులునిర్వహించినారు.బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ మాట్లాడుతూఅభయహస్తం కాదు - బస్మాసుర హస్తం”తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2026 - 2027 బడ్జెట్ అంకెల గారిడీ రేవంత్ మోసం సేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం కాదు బస్మాసుర హస్తం అయింది,అభయహస్తం లో 6 గ్యారెంటీ లు, 13 పథకాలు, 420 హామీలు ఉన్నాయి.. దింతో పాటు బీసీ డిక్లరేషన్, యస్ సీ,ఎస్ టీ.డిక్లరేషన్ లు అమలుకలేదు, రెండు లక్షల రూపాయల రుణమాఫీ సగం మందికి కూడా కాలేదు, మహిళలకు ఫ్రీ బస్సు పెట్టి మగవారికి డబల్ చేసి దోచుకుంటున్నారు.ఇవన్నీటికి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఎదురుచూడగా మొండి చేయి చూపించారని మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ అన్నారు.

మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాట్లాడుతూ..కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీ లను ఆశల పల్లకిలో తీసుకెల్లి, బీసీ లకు హామీలు అమలు చేయకపోగా బీసీలను రాజకీయ రిజర్వేషన్ల పేరిట మొదటి సంవత్సరం రోడ్ల మీద ధర్నాలు, రాస్తారోకోలు తో రాజకీయ ఆర్థిక సామాజికంగా పైకి తీసుక పోతామని మైండ్ గేమ్ ఆడి, ఈ సంవత్సర బడ్జెట్ లో గుండు సున్నా చూపించారు.ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన ఓట్ల పని పూర్తి అయి గెలువగానే బోడి మల్లన్నగా చేసినారు మా ఓట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసి, తడిగుడ్డతో గొంతు కోస్తారా...?రాజకీయాలకు అతీతంగా మా బీసీలంతా ఐక్యమై మీ బట్టలు ఊడదీసి ఉరికిస్తామని హెచ్చరిస్తున్నాం బీసీల ఆత్మగౌరాన్ని దెబ్బతీసిన రేవంత్ రెడ్డికి రానున్న ఓట్లతో కర్రు కాల్చి వాతాలు పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.ఇప్పటికైన పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే అమలేయ్యేటట్టు చూడాలని కోరుతున్నాము అభివృద్ధి ఆపిన వాళ్ళు ఓట్లను అడిగే అర్హత కోల్పోతారన్నారు.

మీ తప్పుడు విధానాలు ఇలాగే కొనసాగుతే రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ , మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి , మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, బందెల బాలరాజు, పరుపాటి రవీందర్ రెడ్డి, చిన్నల ఉప్పలయ్య, గొల్లపల్లి రమేష్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, మేకల మహేష్, పెద్దగోని జీవన్, గారే విష్ణు, భూక్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం షరీఫ్ చెరువు తూము మరమ్మతులు పూర్తి

సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ వెల్లడి





**పర్వతగిరి మార్చి 23 ( విజన్ ఆంధ్ర ) :** అన్నారం షరీఫ్ గ్రామం లో దర్గా ముందు ఉన్నటువంటి తూము మరమ్మత్తుల కోసం గ్రామానికి సంబందించిన ఒక్క వ్యక్తి కాంట్రాక్ట్ తీసుకొని కొంతవరకు పనులు చేసి ఆ పని మధ్యలోనే నిలిపివేశారు. ఇప్పుడు నూతన సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ ఉప సర్పంచ్ యాకాంత ఆ తూము సమస్య చూసి తమ దృఢ సంకల్పం తో ఎలాగైనా ఈ తూము మరమత్తులు పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీళ్లు అందించాలని ఇట్టి సమస్య గురించి వర్ధన్నపేట స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు చెప్పి వారినుండి నిధులు మంజూరుతో ఆ తూము పనులు పున ప్రారంభించి అహర్నిశలు కష్టపడి ఆ తూము పనులు పూర్తి చేయడం జరిగిందని సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ తెలిపారు.ఆ పనికి సహకరించిన అన్నారం షరీఫ్ గ్రామ ప్రజలు,గాడిపెల్లి రాజబాబు దొంతమల రామచంద్రు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# విప్లవ వీర కిశోరం....సర్దార్ భగత్ సింగ్ చిరస్మరణీయుడు

### సమ సమాజ నిర్మాణానికి పోరాడటమే నిజమైన నివాళి

### బి కె యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



**వరంగల్, మార్చి 23 ( విజన్ ఆంధ్ర ):** దేశ స్వాతంత్ర్యం కోసం చిరునవ్వుతో ఉరికంబ మెక్కిన విప్లవ వీర కిశోరం సర్దార్ భగత్ సింగ్ చిరస్మరణీయుడని వారి ఆశయమైన సమ సమాజ నిర్మాణానికి పోరాడటమే నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. సోమవారం 95 వర్ధంతి సందర్భంగా వరంగల్ కొత్తవాడలో భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు ప్రసంగిస్తూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటాలు , త్యాగాలు చేసిన మహనీయులను జాతి ఏనాటికి మరవదన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు లాలా లజపతిరాయ్ మృతికి కారకుడైన పోలీసు అధికారి సాండర్స్ ను భగత్ సింగ్ కాల్చి చంపి ప్రతీకారం తీర్చుకున్నాడన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు23ఏండ్లున్న భగత్ సింగ్ ఆయన సహచరులు రాజగురు, సుఖదేవ్ లపై కుట్ర కేసు మోపి 1931 మార్చి 23 న ఉరి తీశారని, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినదిస్తూ ఆ వీరులు ప్రాణాలు వదిలారన్నారు .మనుషులను చంపగలరేమో కానీ వారి ఆశయాలను మాత్రం చంపలేరని రుజువైందన్నారు. ఆ అమరుల త్యాగాలతో స్వాతంత్ర్య పోరాటం ఉధృతమై బ్రిటిష్ పాలన అంతమైందన్నారు. స్వాతంత్రం సాధించుకొని 78 ఏళ్లయిన నేటికీ సమ సమాజం, సుపరిపాలన రాలేదన్నారు. నేడు అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రపంచ ఆధిపత్యం కోసం అనేక దేశాలపై యుద్ధాలను చేస్తూ ప్రపంచ శాంతికి , మానవాళికి తీరని ప్రమాదాన్ని తలపెడుతున్నదన్నారు. అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై చేస్తున్న యుద్ధం తో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం తో పాటు ప్రపంచంలో అన్ని దేశాలలో ధరలు పెరిగి ప్రజల జీవన పరిస్థితులు దుర్భరంగా మారుతున్నాయన్నారు . ఈ పరిస్థితిలో ప్రపంచ శాంతి కోసం , మన దేశ సార్వభౌమత్వాన్ని, స్వాతంత్రాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందు కోసం, దేశంలో దోపిడీ వ్యవస్థను అంతం చేసి సమసమాజ నిర్మాణం కోసం భగత్ సింగ్ లాంటి అమరవీరులు అందించిన స్ఫూర్తితో కుల మతాలకతీతంగా నేటి తరం పోరాటాలకు సిద్ధం కావాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొద్దుల ప్రశాంత్ , సుమన్, సానాది ప్రశాంత్, సామేల్ ,అభి, రమాదేవి, ప్రి యాంక, అనూష, మధుమిత ,అలేఖ్య,నిక్షిత్ తదితరులు పాల్గొన్నారు .

## వరంగల్‌కు కొత్త ఐటీఐలు ఎక్కడ?

### ఆధునీకరణలో ఆలస్యం ఎందుకు?

### లోక్ సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 23(విజన్ ఆంధ్ర):** తెలంగాణలోని ఐటీఐలు, ఎన్ఎస్‌టీఐల స్థితిగతులు, వాటి ఆధునీకరణ అవసరంపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. ముఖ్యంగా వరంగల్ నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు.తెలంగాణలో పనిచేస్తున్న ఐటీఐలు, ఎన్ఎస్‌టీఐల సంఖ్య, అందిస్తున్న కోర్సులు, శిక్షణార్థుల నమోదు వివరాలను వెల్లడించాలని కోరారు. ముఖ్యంగా వరంగల్ ప్రాంతంలో ఆధునిక సాంకేతిక రంగాలకు అనుగుణంగా శిక్షణ అందిస్తున్నారా అనే అంశంపై కేంద్రాన్ని ప్రశ్నించారు. యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్న నేపథ్యంలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐఓటీ, రిన్యూవబుల్ ఎనర్జీ, 3డీ ప్రింటింగ్ వంటి రంగాల్లో శిక్షణ విస్తరణపై చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. పరిశ్రమలతో భాగస్వామ్యాలు, ట్రైనర్ల నైపుణ్యాభివృద్ధి, ప్లేస్‌మెంట్లపై కూడా వివరాలు తెలియజేయాలన్నారు.

ఈ మేరకు నైపుణ్యాభివృద్ధి కేంద్ర సహాయక శాఖా మంత్రి జయంత్ చౌదరి సమాధానమిస్తూ, రాష్ట్రంలో 301 ఐటీఐలు పనిచేస్తున్నాయని, అందులో వరంగల్‌లో 30 ఉన్నాయని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 1.30 లక్షల మంది శిక్షణ పొందగా, వరంగల్‌లో 11,754 మంది శిక్షణ పొందినట్లు వెల్లడించారు. అయితే కీలక అంశమైన కొత్త ఐటీఐలు, ఎన్ఎస్‌టీఐల స్థాపనపై ఎలాంటి ప్రతిపాదనలు లేవని కేంద్రం స్పష్టం చేసింది. వరంగల్ వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతానికి కేంద్రం నుంచి సరైన మద్దతు లభించడం లేదని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. పీఎం-సేటు పథకం ద్వారా ఐటీఐల అభివృద్ధి జరుగుతోందని కేంద్రం చెప్పినా, రాష్ట్రానికి కొత్త సంస్థలు ఇవ్వడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో, యువతకు ఆధునిక నైపుణ్యాలు అందించడంలో కేంద్రం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.



## భూ వివాదంపై కలెక్టర్‌కు రైతుల వినతి

**వరంగల్ / ఖిలావరంగల్, మార్చి 23(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం అశోక్ నగర్ కు చెందిన ఎండీ సమద్ (75) రైతు తనతో పాటు మరో 40 మందికి సంబంధించిన భూమి సమస్యపై కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు వినతిపత్రం సమర్పించారు. 2019 సంవత్సరం నుండి తమ భూమిపై వివాదం కొనసాగుతోందని తెలిపారు. ఆగస్టు 4,2025 నుంచి ఈ సమస్య మరింత తీవ్రమైందని పేర్కొన్నారు. పూర్వీకుల కాలం నుంచి సుమారు 75 సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూమిని అక్రమంగా ఇతరుల పేర్లకు మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంలో ఇప్పటికే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను పలుమార్లు ఆశ్రయించినప్పటికి సమస్యకు పరిష్కారం లభించలేదని తెలిపారు. సంబంధిత అధికారులు తమ వద్ద ఉన్న భూమి పత్రాలను పరిశీలించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, ఈ సమస్యపై సమగ్ర విచారణ జరిపించి తమ హక్కులను పరిరక్షించాలని కోరుతూ వినతిపత్రం ప్రతులను సంబంధిత అధికారులకు కూడా అందజేశారు. జిల్లా అధికారులు స్పందించి భూమి వివాదాన్ని త్వరితగతిన పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టండి

## రిజిస్ట్రార్ వల్లూరి రాంచంద్రం




**వరంగల్ మార్చి23(విజన్ ఆంధ్ర) :** విద్యార్థులు చెడు వ్యసనాలకు చెడు ఆలోచనలకు దూరంగా ఉండాలని అలాగే ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలని కాకతీయ యూనివర్సిటీ కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వల్లూరి రాంచంద్రం, సీఐ రవికుమార్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా యూనివర్సిటీ మొదటి గేటు నుంచి యూనివర్సిటీ గెస్ట్? హౌస్ వరకు 2కే వాక్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రిజిస్ట్రార్, సీఐ మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆలోచనలతో మెదలాలని, తప్పుడు మార్గాలను ఎంచుకోకుండా సరైన మార్గంలో నడిచి బాగా కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలన్నారు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో జరిగే అన్యాయాల మీద దోపిడి వ్యవస్థ మీద యూనివర్సిటీలలో చదివే విద్యార్థులు ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ ప్రశ్నించాలన్నారు. దేశస్వాతంత్రం కోసం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ చిన్న వయసులోనే ప్రాణాలు అర్పించారన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కళ్యాణ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, కేయూ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నూరి సాయికుమార్, బిరెడ్డి జస్వంత్, ఉపాధ్యక్షుడు మల్లేష్ నాగరాజ్, పవన్, సురాజ్, ఉదయ్, మధు, ఇప్ప భరత్, నరేందర్, పవన్‌కుమార్, రణదీప్, చరణ్, వివేక్, సన్నీ, రాహుల్, శ్రీకాంత్, సందీప్, సాయి, అభిషేక్ పాల్గొన్నారు.

---

# మ్యాపింగ్ ప్రక్రియకు పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలి

## కలెక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి 23(విజన్ ఆంధ్ర) :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లోని వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో 59.47 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా పూర్తిచేయాలంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు, రాజకీయ పార్టీల సహకారం ఎంతో1 అవసరమని పేర్కొన్నారు. ఇప్పటివరకు జాబితాలను అందించని రాజకీయ పార్టీల ప్రతినిధులు తక్షణమే అందించాలని ఆదేశించారు.అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రాజకీయ పార్టీలు పాల్గొనాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు ఉమారాణి, సుమా, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం ఇంచార్జి సూపరింటెండెంట్ రంజిత్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజావాణి వినతులను త్వరితగతిన పరిష్కరించాలి కలెక్టర్

## ప్రజావాణిలో 127 వినతులు స్వీకరణ

## త్వరిత పరిష్కారానికి ఆదేశాలు: జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్, మార్చి 23(విజన్ ఆంధ్ర) :** కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు.ప్రజావాణికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన వినతి పత్రాలను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు.ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 50, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 16, ఇతర శాఖలకు సంబంధించినవి 61 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి సందర్భంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, హాజరైన దరఖాస్తుదారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, తదితర శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు

---

# సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ మాజీమంత్రి హరీష్ రావు కృషి ఫలితమే

### బిఆర్ఎస్ కట్టిన ఫ్యాక్టరీపై కాంగ్రెస్ పార్టీ ప్రసారం విడ్డూరం

### నర్మెట ఫ్యాక్టరీ నిర్మాణమంతా

### గత ప్రభుత్వ హయాంలోనే పూర్తి

### మాజీ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి



**పర్వతగిరి, మార్చి 23 ( విజన్ ఆంధ్ర ):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నిర్మించిన ఫామయిల్ ఫ్యాక్టరీని కాంగ్రెస్ ప్రభుత్వం తామే నిర్మించినట్లుగా ప్రసారం చేసుకోవడం విడ్డూరమని మాజీ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఏడు దొట్ల జితేందర్ రెడ్డి సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో అప్పటి మంత్రి హరీష్ రావు ప్రత్యేకత చొరవతో రు. 300 కోట్ల వ్యయంతో 62 ఎకరాలలో ఈ అత్యాధునిక ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయిందని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని వినియోగిస్తూ ఈ ప్రాంతంలో సాగును ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని హరీష్ రావు స్వయంగా పర్యవేక్షించి నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ పనులు పూర్తి చేయించారని జితేందర్ రెడ్డి తెలిపారు నీటి కొరత లేకుండా రంగనాయక సాగర్ నుండి నీటిని నిలువ చేసుకునేలా 20 కోట్ల లీటర్ల సామర్థ్యంతో ప్రత్యేక చెరువు కూడా నిర్మించినట్లు వెల్లడించారు 2022 ఏప్రిల్ 13న ప్రారంభమైన ఈ ఫ్యాక్టరీ నిర్మాణం 2025 సెప్టెంబర్ నాటికే పూర్తి అయి ట్రయల్ రన్ కూడా విజయవంతంగా ముగిసిందని గుర్తు చేశారు ఇలాంటి ప్రాజెక్టులు పూర్తిగా టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అంకురాపణ చేసినట్లుగా ప్రసారం తీసుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు రాజకీయ లాభాల కోసం వాస్తవాలను వక్రీకరించడం మానుకోవాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

---

# స్వచ్ఛ ఆటోలకు మైకులు తప్పనిసరి చేయాలి

## నగర మేయర్ గుండు సుధారాణి

## 24వ డివిజన్‌లో ఆకస్మిక శానిటేషన్ తనిఖీ

**వరంగల్ మార్చి23(విజన్ ఆంధ్ర) :** స్వచ్ఛ ఆటోలకు మైకులు తప్పనిసరిగా అమర్చేలా చూడాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి శానిటేషన్ అధికారులను ఆదేశించారు.సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో ఆకస్మికంగా పర్యటించిన మేయర్, శానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించారు. శుభ్రత కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మేయర్‌కు ఫిర్యాదు చేస్తూ, చెత్త సేకరణకు వచ్చే స్వచ్ఛ ఆటోలు తమ ప్రాంతానికి వచ్చినప్పుడు ముందుగా సమాచారం అందడం లేదని తెలిపారు. దీనిపై స్పందించిన మేయర్, ప్రతి స్వచ్ఛ ఆటోకు మైక్ ఏర్పాటు చేసి, తడి-పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.అలాగే చెత్త సేకరణలో ఎటువంటి జాప్యం లేకుండా ప్రతిరోజూ సమయానికి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం.హెచ్.ఓ డా. రాజేష్, సానిటరీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

